Reg. No. 1118.

ప్రతివత్రికి రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Thursday, 12-8-43 No. 112

ఖార్కావుపతనం ఈవారంలో సంభవించవచ్చు

మాస్కో, ఆగస్టు 11:—

ఈ ఆదివారంనాటికి ఖార్కావు నగరం పడిపోవునని స్విజర్లాండు ప్రముఖులకొకరు మన్నారు. పారిపోవు జర్మనులకు ఆయుధసామగ్రిమొదలగు వాటిని తినికొనిపోవుటకు ఏర్పాట్లు లేవు. నాశనము చేయుటకు తీరికలేదు. నగరమును తాము వదలిపెట్టినచో దానిని ధ్వంసము చేసితిమన్న బిరుదైనను జర్మనులకు దక్కునట్లు లేదు.

ఖార్కావుకు నైరుతిగా నున్నది.

ఈ రైలుమార్గ విచ్ఛేదమును చాలా ముఖ్యముగా సోవియటు ప్రకటన పరిగణించుచున్నది.

ఆర్కటిర్కా పతనం

ఆర్కటిర్కా క్రాస్నోకుటస్కుల పతనముకూడ నేటివార్తలలో ముఖ్యమైనది. సోవియటు ప్రకటనకూడ వీటిపతనమును ఎరిగించెను. ఆర్కటిర్కా ఖార్కావుకు 70 మైళ్ల వాయవ్యము, ఖార్కావు-కుర్స్కు రైలుమార్గమునకు రెండుమైళ్లదూరము. క్రాస్నోకుటస్కు-పట్టణం ఖార్కావుకు 40 మైళ్లు తూర్పు. క్రాస్నోకుటస్కు - ఆర్కటిర్కా - వాల్చాన్స్కు ప్రదేశమునకు ఈ పట్టణము కీలక మనవచ్చును.

జర్మను సేనలలో రష్యనులు ప్రవేశించిరని జర్మనురేడియో ఒప్పుకొన్నది.

కారాచేవుకు ముప్పు

మాస్కోరంగ దక్షిణభాగమున ఓరెలనుండి బ్రియాన్స్కు వంకకు పయనము సాగించు రష్యనులు బ్రియాన్స్కుకు 80 మైళ్ల దూరములో నున్న కారాచేవుకు పదిమైళ్ళ దూరంలో ఉన్నారు. కారాచేవు పట్టుపడినచో బ్రియాన్స్కు నగరము వరకు వారి మార్గము సుగమమే. అటోగా చెప్పదగిన శత్రు రక్షణలు లేవు. బ్రియాన్స్కు ప్రదేశమున రష్యనులు బజారు మైళ్లు నిన్న ముందుకు పోయియుందురు. బ్రియాన్స్కు వంకకు వచ్చు సోవియటు సేనలు మూడు. ఒకటి తూర్పునుండి ఒకటి ఆగ్నేయమునుండి ఒకటి ఈశాన్యమునుండి నెట్టుకొని వచ్చుచున్నవి.

జర్మను మంత్రులుకూడా బర్లిను వదిలిపోతున్నారు

స్టాకహోం, ఆగస్టు 11:—

కొందరు జర్మనుమంత్రులు బర్లిను వదిలిపోవడం ప్రారంభించారని సోమవారు డెమోక్రాటిక్ పత్రిక బర్నులిఖిరి దెలుపుచున్నాడు. హోమశాఖ ప్రచారశాఖల కొన్నిశాఖాలయాలు యిదివరకే వేరేస్థలాలకు మార్చబడెను. యుద్ధమంత్రివర్గకార్యాలయం దక్షిణజర్మనీలో పేరు తెలుపనట్టి ఒక పట్టణానికి మార్చబడెను.

యుద్ధ చతుర్థ వార్షికోత్సవము

లండను, ఆగస్టు 11:—

బకింగుహాము రాజమందిరమునుండి యీ క్రింది ప్రకటన యీ రాత్రి వెలువడెను. రాబోవు సెప్టెంబరు 3 వ తేదీ యుద్ధ చతుర్థవార్షికదినమగుటవల్ల ఆరోజు జాతీయప్రార్థనదినముగా జరుపవలెనని రాజుగారి యభీష్టమైయున్నది.

బైరోకో ప్రాంతమున జపాను సేనలు

అమెరికను సేనలు చుట్టముట్టినవి

లండను, ఆగస్టు 11:—

నైరుతి ఫెసిఫికు మిత్రకార్యాలయం నుండి యిట్లు సమాచారం తెలుపబడుచున్నది.

అమెరికను సేనలు న్యూజార్జియా బైరోకో ప్రాంతమునగల జపాను సేనలను చుట్టముట్టుట పూర్తిచేసినవనియు, శత్రుసైనికులు తప్పించుకోవలెనన్న రాత్రిపూట చిన్న పడవలలో కొలంబాంగరా దీవికి ఉపసంహరించుట తప్ప వేరే మార్గంలేదనియు అడ్మిరలు హేల్సేతరపున ఒక ఉద్యోగి యీదినం చెప్పెను.

ఛానెలుమీదుగా డోవరు వైకి ఫిరంగికాల్పులు

న్యూరెంబర్గు మీద విమానదాడి

లండను, ఆగస్టు 11:—

ఫ్రెంచికోస్తాలో గల బాటరీఫిరంగులు యీవారం ఉదయం 11 గంటలకు ముందు డోవరు జలసంధిమీదుగా గుండ్లను ప్రేల్చెను. డోవరు ప్రాంతమున కోస్తాపట్టణాలలో ఫిరంగుల కాల్పుల హెచ్చరిక గావింపబడెను. ఆక్సిసువారు అపుడపుడు కొద్దివిరామంతో గుండ్లను ఒక్కొక్కటి ప్రేల్చిరి. వాతావరణం బాగా నుండినందున వస్తువులు బాగా కన్పించుచుండెను.

దాదాపు 75 నిమిషములనేళ్లు అపుడపుడు 5 నుండి 20 నిమిషముల విరామముతో ఫ్రెంచికోస్తానుండి బాటరీఫిరంగులు 12 కు పైగా గుండ్లను ప్రేల్చెను. కొన్ని గుండ్లు డోవరు పరిసరమున పడెను.

దక్షిణ జర్మనీలో అత్యంత ప్రాముఖ్యమైన రైల్వే పారిశ్రామిక కేంద్రమగు న్యూరెంబర్గును నిన్న బ్రిటిషు బాంబర్లు కడుదారుణముగా బాంబు చేసెనని విమాన మంత్రివర్గ ప్రకటన దెలుపుచున్నది. మూడు జర్మను పోరాట విమానాలు ధ్వంసమయ్యెను. 16 బ్రిటిషు బాంబర్లు కన్పించలేదు.

స్విజర్లాండులో ముసోలిని

లిస్బను, ఆగస్టు 11:—

ముసోలినీ స్విజర్లాండులో ఉన్నట్టు లిస్బనులోని ఇటాలియను రాజకీయ వర్గాలందు గట్టి నమ్మకం కలదు.

బిడ్డ తన స్నేహితుడైన ఉడ్ వర్డ్స్ గ్రైప్ వాటరును తానుగా తెలుసుకొనుచున్నది

WOODWARD'S GRIPE WATER

keeps baby well

I-WW110-111 TEL

W. WOODWARD LTD. LONDON. ENGLAND.

ఇటలీ మీదుగా జర్మనీపై దండయాత్రకు మార్గాంతరము

రష్యా చైనాల సహకారం అత్యంత ప్రధానము

చర్చిల్ రూజ్వెల్టు సంభాషణలను గురించి పత్రికాభిప్రాయాలు

వాషింగ్టను, ఆగస్టు 11:—

చర్చిలు రూజ్వెల్టుగార్లు సమావేశమగునపుడే యే విషయములనగురించి మాట్లాడుదురను సంగతి చూచాయగా బయటపడుచున్నది. జర్మనీని పడగొట్టుటకై రష్యాతో కలసి త్రోత్తు యుద్ధరంగములు బయలుదేరదీయవలెను. అందుకల్ల రష్యాలోను యూరోపులో ఇతరచోట్లతోను మిత్రమండలికి విజయములు చేకూరును, అను భావముతోనే చర్చిలుగారు కెనడా ప్రధానియగు మెకిన్జి కింగుగారితో సంభాషించిరి. అమెరికా సంయుక్తరాష్ట్రముల అధ్యక్షునితో వారు జరుపగల సంభాషణలలోను ఈ అంశమే ప్రాముఖ్యము వహించును.

జర్మనీపై దండెత్తుటకు కొత్త ఉపాయము

ఇటలీలో ప్రవేశించి ఇటలీనంతను జయించి జర్మనీని చేరుకొనుట చాలా దూరపుదారి. అంతకన్న ఎక్కువ సాహసముగ కార్యమును మిత్రమండలి చేయగలనట్లు విమర్శకులు తెలుపుచున్నారు. ఇటలీపై దండయాత్ర నిశ్చయమని రెండువారాలక్రిందట అందరు అనుకొనిరి. అందుకుబదులు జర్మనీని అణచుటకు వేరొక ఉపాయము చర్చిలు. రూజ్వెల్టు సమావేశములో నిశ్చయముకావచ్చును.

ఈ ఏడాదిలోగా విజయదర్శనమం

ఈనిశ్చయం ఫలితంగా ఈసంవత్సరాంతంలోగా, విజయము కనుచూపుమేరకు వచ్చునని ఒక గొప్పమిత్రమండలి ప్రముఖాధికారి చెప్పెను. ఈ ఆశకు కారణము రష్యాలో సమ్మెలీ విసవిలో సాధించిన అద్భుత విజయములే కాని, ట్యూనిసియా సిసిలీలలో బ్రిటిషు అమెరికను సేనల విజయము కాదు. ఈ సంగతిమీద ఆ అధికారియే బయటపెట్టెను. ఖార్కావును పట్టుకొని మూడవత్తు యూక్రేను రాష్ట్రమునుండి జర్మనులను ఊడ్చివేయుటకు రష్యనులు సమకట్టుటవల్ల వత్సరాంతమునాటికి విజయారంభ మాశించుటకు అవకాశముత్పన్నమైనది. కడచిన మేనెలలోకన్న ఇప్పుడు మిత్రమండలికి యుద్ధపరిస్థితులు చాలా అనుకూలముగా నున్నవనుట నిర్వివాదాంశము. పరిస్థితులరీతిగా ఆకస్మికఅనుకూల్యము వహించుటవల్లనే చర్చిలు రూజ్వెల్టుగార్లు పదివారాలలోగానే మరల సమావేశముకావలసి వచ్చినది. మొట్టమొదట వేసికొన్న యుద్ధకార్యక్రమములు పనికిరాకపోయినవి. క్రొత్త కార్యక్రమముల వసరమైనవి. ఇట్టిమహత్తర కార్యభారమును వహించు ఇప్పటిసమావేశము ప్రస్తుత ప్రపంచయుద్ధంలో చాలా ముఖ్యమైన ఘట్టముగా చరిత్రలో వినుతికెక్కగలదు.

స్టాలినుతో సంప్రతింపులు

రష్యాప్రధానిస్టాలిను సంభాషణలో పాల్గొనుటకు అమెరికాకు రానప్పటికిని స్టాలినుకు ఎప్పటికప్పుడు సంభాషణల ముఖ్యాంశములను తెలియజేయుచునే యున్నారు. చర్చిలుగారు కనడా ప్రధానితోను రూజ్వెల్టుగారితోను మాట్లాడు అపార ప్రాముఖ్యము గల విషయములు రష్యాలోని బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రముల రాయబారులద్వారా స్టాలినుకు తెలిసినవి. ఇప్పుడు సాగించు యుద్ధములో రష్యా బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రములు భిన్నరీతులగా కాక ఏకముఖముగా వ్యవహరించవలెను పట్టుదల మెండుగా నున్నది.

బ్రిటిషు రాయబారి యగు సర్ ఆర్చిబాల్డు క్లార్కుకెర్ గారితోను అమెరికా సంయుక్తరాష్ట్రముల రాయబారి యగు హ్యారీగారితోను స్టాలిను మాట్లాడినట్లును రష్యావిదేశాంగ మంత్రి యగు మాలటావుగారు కూడ సరసమన్నట్లును రష్యారేడియో నేడు ప్రకటించెను.

పత్రికల వ్యాఖ్యలు

చర్చిలు - రూజ్వెల్టు సమావేశమునకు స్టాలిను రానందుకు బ్రిటిషు పత్రికలు నిచారం వెలిబుచ్చుచున్నవి. స్టాలిను రాకపోయినను టెలిఫోను ద్వారానూ, రాయబారుల ద్వారానూ స్టాలిను అభిప్రాయమును కనుగొనుటకు ప్రత్యేకమగు ఏర్పాట్లు చేయబడినవని డెయిలీ మెయిలుపత్రిక విలేఖరి వ్రాసెను.

అత్యవసరవిషయములనగురించి జరుగనున్న నిర్ణయములు, రష్యా సహకారము లేనిచో, ఫలప్రదము కానేరవు. రష్యా, బ్రిటనులు చేసికొన్న ఒడంబడిక నిలుచుటకుగాని, యుద్ధానంతరము యూరోపు పునర్నిర్మాణమునకుగాని రష్యా సహకారము అత్యవసరము కనుక, ఈ యుద్ధములో రష్యాను కనుగొనికాని ఏ నిర్ణయము చేసికొనకపోవుట చాలా మంచిపద్ధతి." అని లండను టైమ్సు సలహా.

డెయిలీ టెలిగ్రాఫ్ సంపాదకీయము:— "ఇనుము నండు న్నప్పుడే సమ్మెట పోట్లు పడవలెను సంగతిని రష్యనుల కాంతగా గ్రాహ్యమైనదో, బ్రిటిషువారికి అమెరికనులకు గూడ అంతబాగా గ్రాహ్యమైనది. వారు అవకాశము జారవిడువరు. జర్మనీపై అచ్చగా విమానదాడులు హెచ్చించుటవల్ల ప్రయోజనంలేదు. మిత్రమండలి జాగ్రత్తగా కోమకొని యుండవలసిన కాలము తీరినది. ధైర్యముగా దెబ్బ కొట్టు కాలము ఆసన్నమైనది."

చర్చిలు - రూజ్వెల్టులతో స్టాలిను కూడ ఒక చోట సమావేశమైనచో ఆ వార్త తెలియగానే యూరోపులో శత్రుదేశములన్నిటిలోను గొప్ప సంచలనము పుట్టెడిది

(4 వ పేజి చూడుడు)

గాంధీజీ లేఖల వివరాలు

ప్రభుత్వసభ్యుని వెదిమె బిగింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 11:—

అసెంబ్లీలో శ్రీ ఆర్ గుప్తాగారి ప్రశ్నకు హోము మెంబరు సర్ రెజినాల్డు మాక్స్వెల్ గారు ప్రత్యుత్తరమిస్తూ గాంధీజీ నిర్బంధమున నుండేవరకు వారు వ్రాసిన లేఖలలోని సమాచారములను బయటపెట్ట వీలులేదని చెప్పిరి.

ఈ సభ్యుడే వేసిన యింకో ప్రశ్నకు బదులుగా శ్రీ॥ శ్రీ॥ ప్రా. సి. బి. జోషీగారు యల్. ఏ. గారి చావుకు సంబంధించిన పరిస్థితులు బట్టిచూస్తే వారి ఆశ్రితులు ఎట్టి నష్టపరిహారముగాని కోరుటకు ఆస్పదమున్నట్లు తోచదనిరి. ఆ విషయము సంయుక్తరాష్ట్ర ప్రభుత్వమునకు సంబంధించినదనియు, ఇండియా ప్రభుత్వానికి సంబంధించినదనియు కాదనియు చెప్పిరి.

ప్రశ్నలకాలము అయిన తరువాత యుద్ధపరిస్థితి చర్చించుటకు అసెంబ్లీ రహస్యసభ జరిగెను. 6 గురు కాంగ్రెసుపార్టీ సభ్యులు హాజరైరి.

వ. ఆఫ్రికాపై ప్రతీకారం

దక్షిణాఫ్రికా ఫ్యెస్టింగ్ శాసనానికి ప్రతీకారంగా సంకల్పించబడిన శాసనం అధికారులు తీవ్రంగా పరిశీలిస్తున్నారు. భారతప్రభుత్వం అనుకున్నంత నిస్సహాయ స్థితియందు లేదని ఇందువల్ల వ్యక్తమైందని శాసనసభ్యులు అనుకుంటున్నారు. పంచదార మున్నగు పరిశ్రమలకు జనపనారసంచులకుదక్షిణాఫ్రికా భారతదేశంపై చాలవరకు ఆధారపడి ఉంది. అట్టివారి జనపనార సంచులయెడ మతి నిషేధం భారతప్రభుత్వం తలపెట్టడం తగు ప్రతీకారమే. ఇతర దిగుమతులలో భారతప్రభుత్వం నుంచి నారసంచులే 100 కి 50 వంతులు దక్షిణాఫ్రికాకు 1939 సం॥లో నున్నవి. ఇండియా దక్షిణాఫ్రికా వాణిజ్య ఒడంబడికను గూడా భారతప్రభుత్వం ఖండించవచ్చునని, ఇందుకు మూడు మాసాలు నోటీసు అవసరమనీ, ఈలోపున ప్రతీకారశాసనం అమలు జరుపవచ్చునని అసెంబ్లీలీడరులలో ముచ్చటించుచున్నారు.

భారత ఎసెంబ్లీ రహస్య సమావేశం

ప్రభుత్వ సభ్యులు హాజరు కాలేదు

ఢిల్లీ, ఆగస్టు 11:—

ఈ వారం భారత అసెంబ్లీ రహస్యసమావేశం జరిగింది. నేటిసభలో కొన్నిసంభవాలు కలిగాయి. వాటినిగురించి రేపటిసభలో అడ్జరను మెంటుతీర్మానాలను ఉపపాదించడానికి అనుమతి నియ్యవలెనని ముస్లింలీగు పార్టీకి చేరిన నవాబుసిద్దికు అలీఖాను గారును సర్దారు మంగళసింగుగారును అధ్యక్షుని కోరారు.

నేడు మధ్యాహ్నము పలాహారాలఅనంతరము ముఖ్యంగా సభలో వుండవలసినంత మంది సభ్యులులేకపోయిరి. ప్రభుత్వసభ్యులకూడా సకాలానికి రాలేదు. అందువల్ల యుద్ధసన్నాహాలను గురించిన పూర్తివివరాలను తెలుసుకొని వాటినిగురించి చర్చించడానికి తమకు కలగవలసిన గొప్ప హక్కును సభ్యులు పోగొట్టుకోవడం తటస్థించింది. ప్రభుత్వసభ్యులు సకాలానికి రాకపోవడమును గురించి రేపటిసభలో అడ్జరను మెంటు తీర్మానములను ఉపపాదిస్తానని నవాబు గారు తెలియజేశారు."

దీనినిగురించి తానుకూడా ఒక తీర్మానమును ఉపపాదిస్తానని కాంగ్రెసు పార్టీకి చేరిన సర్దారు మంగళసింగుగారు తెలియజేశారు.

ఇండియాకు సింహళం విన్నపం

బియ్యంపంపడం మానరాదనుట

కొలంబో, ఆగస్టు 11:—

సింహళంలోని భారతీయ వాణిజ్యసంఘంవారు ఇండియా ప్రభుత్వానికి తంతివార్తనంపుచు, ఇండియాలో బియ్యం చాలనందుకు విచారించుచు, 1944 జనవరివరకు ఇండియానుండి బియ్యం ఎగుమతి చేయరాదను ఇండియాప్రభుత్వంవారు నిర్ణయించినందుకు ఆదుర్దాపడుచు, సింహళానికి ఎగుమతి పూర్తిగా నిషేధింపరాదని కోరిరి. సింహళానికి ఇండియాబియ్యం సప్లయిచేస్తూనుంటే రెండుదేశాలకు సఖ్యత పెంపొందునని సూచించిరి.

పట్నవాసాల్లో రేషనింగు ప్రభుత్వ నిర్ణయము

న్యూఢిల్లీ, ఆగస్టు 11:—

పట్నప్రాంతములలో ఆహారపదార్థముల రేషనింగు ప్రవేశపెట్టుటకు ఉపద్రవమణిగకగా నుండదగిన చర్యలన్నిటిని గైకొనవలెనని నిర్ణయింపబడినది. రేషనింగు పద్ధతి సంతృప్తికరము అమలగుచున్న బొంబాయిలో రాష్ట్రీయ ప్రభుత్వాధికారులకును సంస్థాన ప్రభుత్వాధికారులకును శిక్షణ గరపుటకు త్వరలో యేర్పాట్లు చేసెదరు:—

ఇటీవలజరిగిన ఆహారసభవారు, ఫుడ్ గ్రెయిన్సుపాలసీ కమిటీవారు, ఇండియా ప్రభుత్వమువారి రేషనింగు సలహాదారుడు కిర్కుబీగారు సలహానిచ్చుటచే ఈ నిర్ణయము జరిగినదని తెలియుచున్నది.

కిర్కుబీగారు దేశమంతట పర్యటనము గావించి గవర్నర్లు, దివానులు, రెసిడెంట్లు, ఉన్నత ప్రభుత్వాధికారులు మున్నగువారితో చర్చించి సంగతులన్నియు కనుగొనెను. ప్రభుత్వమువారు పట్టుదలతో ప్రవర్తించి, అవసరమగుచట్టములన్నిటిని అమలుపరచి, తమ విధానమును అమలుచేయుటకు తగిన యేర్పాట్లుచేయుచో కార్డు రేషనింగుస్కీము జయప్రద మగునని కిర్కుబీగారు తలచుచున్నారు.

సప్లయి కంట్రోలు

రేషనింగువిషయమై దేశములో రెండు అభిప్రాయములు కలవు. రేషనింగువలన ప్రజలకు కష్టము కలుగునని ఒక కొందరు తలచుచున్నారు. తమకు కావలసిన ఆహారపదార్థములు లభించునను నమ్మకము ప్రజల కేర్పడునని మరికొందరు తలచుచున్నారు. రేషనింగు ప్రధానోద్దేశ్యము వినియోగము తగ్గించుటకాదు. కొరతగానున్న పదార్థములను న్యాయముగా పంచుటయైయున్నది. పదార్థములు పుష్కలముగానున్నప్పుడు ముందు అవసరములకు నిలువచేసికొనుటకుగాను వినియోగము తగ్గించుటవసరము. ఆహారపదార్థములు తక్కువగా నున్నప్పుడును, సరిగా సప్లయికానప్పుడు రేషనింగు మరింత అవసరమగుచున్నది.

రేషనింగు స్కీములన్నియు సప్లయి కంట్రోలులో నంతర్భాగముగా నుండవలెను. సప్లయిలను కంట్రోలుచేయుటకు మూడు మార్గములు కలవు. (1) ఉత్పత్తియగు సమయమునుండి చిల్లరగా అమ్మువర్తకుల చేతులలోనికి వచ్చువరకు నిర్ణీతధాన్యములు సంపూర్ణముగా ప్రభుత్వమువారివశమునందవలెను. (2) ప్రభుత్వపక్షమున వ్యవహారము జరుపుటకు వర్తకుల నుపయోగించుకొనవలెను. (3) ఈ రెండుపద్ధతుల సమ్మేళనము. ఇట్టి సమ్మేళనము చాలా సంతృప్తికరముగా పనిచేసినది.

మరికొన్ని ముఖ్యసూచనలు

కిర్కుబీ నివేదికయందలి యితరసలహాలు దిగువ పొందుపరుపబడినవి.

(1) దేశమునందలి పెద్దపట్టణములన్నిటియందును రేషను కార్డులనిచ్చుపద్ధతిని నిష్కర్షగా అమలుపరుపవలెను.

(2) కొన్నిప్రాంతాలలో తగినంత సప్లయి లేదనుకారణమున రేషనింగును ఆపరాదు. సప్లయి తగినంతగాలేదు గనుకనే వెంటనే నిష్కర్షగా రేషనింగును అమలుచేయుటవసరము. సప్లయిలు యెక్కువైనకొలది మొదట నిర్ణయించిన పరిమితిని హెచ్చింపవచ్చును.

(3) రాష్ట్రములును, సంస్థానములును ఒకేపద్ధతి నవలంబింపవలెను. స్థానికస్థితిగతులకవసరమగు స్వల్పమార్పులు మాత్రము వారు చేసికొనవచ్చును. ప్రస్తుతము తరుగుగా నున్నట్లు కనబడువస్తువులను మాత్రమేగాక, ముఖ్యఆహారపదార్థముల నన్నిటిని రేషను చేసి ప్రజలకు న్యాయముగా పంచవలెను.

(4) రేషనింగు జయప్రదము కావలసినచో దేశమంతటిట ఆహార ఫలహోసంఘములను, ఆహార కంట్రోలు సంఘములను యేర్పరుచుటవసరము. వీలైనంతవరకు ధాన్యవర్తకమునందు అనుభవముకలటోకు ధాన్యవర్తకుల సహాయము గైకొనవలెను. ప్రభుత్వమువారు చిల్లర గుమాస్తాలను యేర్పరచి, ప్రజలకు స్వయముగా ధాన్యము సమ్మనలాలు లన్నిటిలోను ప్రజలకు విశ్వాసము కలిగినది.

కిర్కుబీగారు యింకా చాలా సూచనలు గావించిరి. వీనిని ప్రభుత్వమువారు విచారించుచున్నారు.

సమ్మరువెల్సుకు కొత్తఉద్యోగం

న్యూయార్కు, ఆగస్టు 11:—

యుద్ధానికి సంబంధించిన రాజకీయవ్యవహారాలను యుద్ధానంతర నిర్మాణమునకు సంబంధించిన పనులను సంధానంచేస్తూ మూయకొనే ఉద్యోగము అమెరికా సహాయకార్యదర్శి సమ్మరువెల్సుగారికి ఒడగబడునని న్యూయార్కు టైమ్సు వాషింగ్టను విశేషము తెలుపుచున్నాడు. సమ్మరువెల్సుగారు తమ సహాయకార్యదర్శి పదవికి రాజీనామా నిస్తారని సంచలనపడుచున్నది.

ప్రస్తుతం వాషింగ్టనులోనుండే అర్జంటీనా అమెరికా రాయబారి వార్నర్ అర్మరుగారు వెల్సుగారిస్థానే నియమింపబడవచ్చును.

ఇటలీ కనుచూపుమేరలో వున్నది

జర్మనుల తీవ్రప్రతిఘటన

ఆల్జీర్సు, ఆగస్టు 11:—

యీనిలకీకి ఉత్తరాన రిపోస్టో మార్గాన సిసిలీ తూర్పుతీరానవున్న గార్డియా మిత్రసేనల వశమైందని అధికారకర్తృత్వ ప్రకటిత మైంది.

ఇటలీ - చూపుమేరలో

ఎట్నాపర్వతముయొక్క దాపుల నున్న గార్డియా వశమవటంతో అష్టమసేనకు ఇటలీ భూభాగంచూపు మేరలోకి వచ్చింది.

ఎట్నాగుట్టలకు, సముద్రానికి మధ్య అష్టమసేన ముందుకు పోతోంది. బ్రిటిషు సేనలకు ఇటలీ భూభాగం కనపడుతోంది. శత్రు ప్రతిఘటనను తీవ్రంగా ఎదుర్కొనలసిన గడ్డగోచరమౌతోంది. ఇప్పుడు అష్టమసేన ఉన్న ముమ్మొనకు - ఇటలీ భూభాగానికి మధ్య 35 మైళ్లు దూరము.

సందగమనం

అష్టమసేన వెనుకనున్న రాయిటర్సు ప్రత్యేకవిలేఖరి ఇల్లా వ్రాస్తున్నాడు:— ఈశాన్య సిసిలీలో జర్మనులు ఆత్మరక్షణకోసం పోరాటంలో ఘట్టంచేరుకొని తీవ్రంగా వాళ్లు పోరాడుతూండటంవల్లా మిత్రగమనం మందగించింది.

ఎట్నాకు అవతలివైపున గూడా ఇదే విధంగా బ్రిటిషు, అమెరికన్ సేనల గమనం మందగించింది. బ్రాంటెమాతెరాల మధ్య యాత్ర అతికష్టంగా ఉంది.

అడుగడుగునకు పోరాటం

రెండాజో మిత్రవశమైతే ఎట్నాకు ఉత్తర ప్రాంతానికి కీలకస్థానం చిక్కిపోయినట్లౌతుందని జర్మనులు గమనించారు. అందువల్ల వాళ్లు చాలా పట్టుదలగా పోరాడుతున్నారు. వెంటనే అతిబలం శిథిలపరచుందనుకోవటానికి వీలులేదు. అడుగడుగునకు పోరాడితేగాని అక్షరాజ్యాలనుంచి ఒక్క అంగుళంవశంగావటంలేదు. అందువల్ల ఈ మందగమనంతో పురోగమనం కొంత ఆలస్యమయ్యేట్లుంది.

ఇటాలియన్ ప్రకటన

"మధ్య, ఉత్తర రంగాల్లో ఆత్మరక్షణకు భీకరపోరాటం జరుగుతోంది. ఇటాలియన్ జర్మనుసేనలు జోరుగాపోరుచున్నవి. శత్రుబాంబర్లు మేస్సీనపై పునఃపునఃదాడులు సలుపుచున్నవి"

నేపిల్స్ సింధుశాఖలో మిత్రకాకలు

ఆల్జీర్సు మిత్రకార్యాలయ ప్రకటన:— బ్రిటిషు యుద్ధనౌకలు నేపిల్స్ సింధుశాఖనుండి ఇటలీ భూభాగమున్న కాస్టెల్లామారేడిస్టాబియాపై ఫిరంగులు పేల్చినవి. అక్కడ నౌకా నిర్మాణశాల నౌకాశ్రయము వున్నది. ఇంకో యుద్ధనౌకల ముఠా కాపువాటెకానీవద్ద పంతేనలపై ఫిరంగులు కాల్చినవి.

ఉభయసేనల నష్టం

సిసిలీయుద్ధం మొదలుపెట్టాక అక్షరాజ్యాలవి 418 విమానాలు మిత్రరాజ్యాలవి 178 విమానాలు నాశనమైనవి.

కాంగ్రెసు నాయకుల విడుదల

డర్బాను భారతీయులసభ

డర్బను, ఆగస్టు 11:—

దక్షిణాఫ్రికాలో డర్బనులోకూడా మొన్నటిరోజున హార్షికదనము జరిగింది. దక్షిణాఫ్రికా యిండియాలీగు డర్బనుశాఖవారు బహిరంగసభలో యీరీతిగా తీర్మానమును చేశారు.

ఫాసిజమును నిర్మూలించవలెను. ఇండియాలో ప్రదలందరున్నూ ఐకమత్యమైతేగాని యిది కొనసాగదు. ఇండియాదేశానికి సంపూర్ణస్వాతంత్ర్యము లభించేలాగు చేసే నిమిత్తం భారతకాంగ్రెసు మహాసభవారున్ను భారతముస్లింలీగువారున్ను తమ విభేదాలను పూర్తిగా వదులుకొని సంపూర్ణమైన అయికమత్యంతో పనిచేయవలెను. ఇండియాబ్రిటను దొరతనాలవారు భారతనాయకులందరిని వెంటనే వదలిపెట్టవలెను. ఇండియా సంపూర్ణస్వాతంత్ర్యముగల దేశమే అని వెంటనే ప్రకటించవలెను.

బొంబాయిలో 300 మందిని వదిలేశారు

బొంబయి, ఆగస్టు 11:—

ఈ నెల 8 వ తేదీని బొంబాయిలో అరెస్టుచేయబడిన 300 మందినిన్నీ యీవారాత్రి వదిలేశారు.

గంటలపంచాంగం

స్వభాను సం॥ శ్రావణ శు॥ ద్వాదశి 1943 సం॥ ఆగస్టు 13 శుక్రవారం.

శు॥ ద్వా ఉ 9-51 పూపా రా 9-2 వర్జ్యం ఉ 7-30 ల 9-0 కు.

శు॥ త్రయోదశి ఆగస్టు 14 శనివారం.

శు॥ త్ర ఉ 7-34 చతు తె 5-9 ఉపా రా 7-26 వర్జ్యం రా 11-9 ల 12-38 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ శ్రావణ శు॥ ఏకాదశి

గురువారము

ప్రతీకారమేగత్యంతరం

దక్షిణాఫ్రికా శ్వేతనాయకులు భారతీయులపై నిషేధశాసనమును గావించినపుడు, దాని ఫలితముల సరిగ నూహించికొనినటుల లేదు. బహుశా, భారతీయులీ పరాభవమును, పెనుకటివలెనే సహించి యూరకొనెదరనియు, పారతంత్ర్య పాశముల బడియున్న భారతజాతి నుండి వ్యాగ్రూపమగు ఆక్షేపణలు తప్ప మరేవిధమగు ఒత్తిడి గాని వచ్చుననిభయపడనక్కరలేదనియు, వారు తలంచియుందురు. భారతీయులటుల నిస్పృహజెంది, అవమానపరంపరలకు తలయొగ్గక, ప్రతీకారచర్యల దలపెట్టుట శ్వేతనాయకులు నిపుడు చకితులు గావించుచున్నది. దక్షిణాఫ్రికా ఇండియన్ కాంగ్రెసు అత్యంతనింద్యమగు శ్వేతప్రభుత్వ చర్యను, నాగరికప్రపంచము యెదుట బయల్పరచుట కిపుడు నిశ్చయించుకొనుటను జూచి, స్మట్సు సేనానివంటి వృద్ధ ఆంగ్ల రాజనీతిజ్ఞుడు గూడ దురహంకారాతిరేకముచే వివేకము గోల్పోవుచున్నాడు. లేనిచో, దక్షిణాఫ్రికా ఇండియన్ కాంగ్రెసుయొక్క రాయబార వర్గమునకు, స్మట్సుప్రధాని దర్శన మొసగ నిరాకరించి యుండడు.

తానటుల నిరాకరించుటకు స్మట్సుసేనాని దెలిపిన కారణము విచిత్రముగ నున్నది. ఇండియన్ కాంగ్రెస్‌వారు, తమకు జరుగుచున్న అన్యాయముల గురించి ఇండియా బ్రిటను అమెరికా దేశములకు విన్నవించుకొనిరట. అది తంతవ్యము గాని దోషమట. స్మట్సుగారుగాని, వారి ప్రభుత్వము గాని, ఇట్టి విన్నపములు నేరములని ఎప్పటినుండి కనిపెట్టిరో దెలిపిన బాగుండెడిది. దక్షిణాఫ్రికా భారతీయులు, అచటి శ్వేత ప్రభుత్వము తమ కొనర్చుచున్న అన్యాయముల గురించి, ఆదినుండియు భారతదేశమునందలి తమ సోదరులకును, భారత ప్రభుత్వమునకును దెలుపుకొనుచునే యుండిరి. భారత ప్రభుత్వ మచటి భారతీయుల యోగక్షేమములు విచారించి శ్వేత ప్రభుత్వముతో వ్యవహరించుటకుగాను దక్షిణాఫ్రికా యందొక ఏజెంటును గూడ నియమించి యుంచెను. దక్షిణాఫ్రికాప్రభుత్వము అచటి భారతీయులకు, సరిసమాన పౌరస్వత్వములు నొసగి అచటి దేశీయులతో సరిసమానముగ సరిసమానము, [illegible] ప్రభుత్వ మిట్టి [illegible] మగుటచే, ఎద్దియు లేదు. బ్రిటిషు ప్రభుత్వమునకు భారతీయులు గావించిన విజ్ఞప్తియు గూడ నిట్టిదే. దక్షిణాఫ్రికా ఇంకను బ్రిటిషు సామ్రాజ్యమునం దొకభాగముగనే యున్నది గాని విడిపోలేదు. కనుక, బ్రిటిషుదేశమునకు విజ్ఞప్తి చేయుట యందు గూడ ఇండియన్ కాంగ్రెసు దోష మెద్దియును లేదు. అంతియగాక, అధిక సంఖ్యాకులు, అల్పసంఖ్యాకులను హింసించి అణగద్రొక్కుచున్నపుడు, నాగరక దేశములు జోక్యము గల్గించుకొని నివారించుట అంతర్జాతీయ సంబంధములయందు క్రొత్తగాదు. బ్రిటను, అమెరికా లావిధముగ జోక్యము గల్గించుకొనిన నిదర్శనములు కొల్లలుగ గలవు. తుదకు జాతీనమితి గూడ, అల్పసంఖ్యాక సమస్యలను, నాగరక ప్రభుత్వముల ధర్మ నిర్ణయమునకు బెట్టుటకు స్పష్టముగ ఏర్పాటులగావించి యుండెను దక్షిణాఫ్రికా శ్వేత ప్రభుత్వమిపుడు ఆఫ్రికా ఖండమందలి శత్రుసామ్రాజ్య ప్రాంతములపై పరిపాలనాధికారమును తనకు సంపాదించుకొనుటకు ప్రయత్నించు చున్నది. కనుక రంగుజాతులపై తామవలంబించుచున్న పద్ధతులు ప్రపంచమునకు వెల్లడియగుచో నాప్రయత్నములకు భంగము గల్గునను భయముచే స్మట్సుప్రధానికి భారతీయులపై నిట్టి రోషావేశము గల్గెనని తలంచుట తప్పగాదు.

స్మట్సు ప్రధానియు, శ్వేతనాయకులును ఎంత చిందులు త్రొక్కినను ఈ సందర్భమున భారత ప్రభుత్వపు కర్తవ్యము మాత్రము స్పష్టము. దక్షిణాఫ్రికాపై ప్రతీకారచర్యను గైకొనుటకు భారతప్రభుత్వమిక నేమాత్రము ఆలసింపరాదు. ఈ సందర్భమున, దక్షిణాఫ్రికాకై ఆర్థిక ఆంక్షలకు దిగినయెడల భారతదేశమునకే నష్టమని వాదించువారు కొందరుండవచ్చును. కాని జాతీయాత్మగౌరవమునకు సంబంధించిన విషయములలో ఆర్థికలాభముల లెక్కలకు తావులేదు. అయినను, వాణిజ్యము విషయమున గూడ భారతదేశ మంత నిస్సహాయముగ లేదు. భారతదేశపు సాలీనా దిగుమతులలో, దక్షిణాఫ్రికానుండి వచ్చుసరకు సుమారు రు 35 లక్షలు; అనగా నూటికి 0.2 వంతులు. దీనియందధిక భాగము, తోళ్లపదును చేయుట కుపయోగించు తంగేడుపట్ట, రాక్షసిబొగ్గు. వానిలో తంగేడుపట్టకు బదులు దేశమున లభించు తంగేడుతో నర్దుకొనుట కష్టము గాదు. ఇక బొగ్గు—ఈ దేశమున సమృద్ధిగ గలదు. కనుక, ఈ దిగుమతులు పోవుచో మనము చిక్కుపడెదమను భయమక్కరలేదు. సంగ్రామపూర్వపు వత్సరమున రు 153 లక్షల సరకు దేశమునుండి ఆఫ్రికా కెగుమతి యైనది. దీనియందత్యధికభాగము, గోనెసంచులు, జనుపనార పట్టాలు. ఇవి దక్షిణాఫ్రికాకు ఇతర దేశములనుండి అంత సులభముగ లభించునవి గావు. కనుక, ఆర్థికముగ జూచినను, ప్రతీకారచర్యకు బూనుకొనుటకు భారతప్రభుత్వము సంశయింపనక్కరలేదు.

ఇట్టి చర్యలవలన ఉభయజాతులకును తాత్కాలికముగ విరోధము లధికమగుట సహజము. దక్షిణాఫ్రికాలోని భారతీయులు ఇప్పటికంటె ఎక్కువ కష్టములకుగూడ గురిగావచ్చును. ఈ సంఘర్షణ కొన్ని వత్సరములకు బాడ సాగవచ్చును. అయినను, [illegible] యాయులన్నియు దక్షిణాఫ్రికా మగుటచే, [illegible] మీద [illegible] మీద [illegible] మీద

బందరు బెజవాడల యందు రేషనింగా?

పత్రికా విలేఖరులతో కృష్ణ జిల్లా కలెక్టరు సంభాషణలు

(మా విలేఖరులవద్దనుండి)

బందరు, ఆగస్టు 9:—

కృష్ణాజిల్లా కలెక్టరుగారైన రావుబహదూర్ శ్రీ మహంతిగారు బందరులోని పత్రికావిలేఖరులను తమ బంగళావద్ద సమావేశపర్చిరి. ఈ సమావేశమునకు హిందూ, ఆంధ్రపత్రిక, కృష్ణాపత్రిక ప్రతినిధులు హాజరైరి.

స్థానికముగా కంట్రోలుధరలకు విలేఖరులకు గూడ కాగితములు దొరకుటలేదనియు, కాగితపు మిల్లులచే నియమితులైన ఏజంట్లు కంట్రోలుధరలకు కాగితము అమ్మవలసిన అవశ్యకతయున్నదా అని ప్రశ్నించగా కలెక్టరుగారు, కంట్రోలుధరలకు కాగితము పరుకు ఉంచుకొని అమ్మనియెడల అట్టి విషయములను తెమకు రిపోర్టుచేసిన చర్య తీసుకొందుమని తెల్పిరి.

ఒక్కొక్క ఆసామి యింటియజమానుడు తన స్వంతఖర్చుకు కనీసము ఎంత ధాన్యము నిల్వయుంచుకొనవచ్చునని ప్రశ్నింపగా శ్రీ కలెక్టరుగారు ఆ విషయమును విలేఖరులకు త్వరలోనే తెల్పుదు మనిరి.

సంభాషణలవల్ల బందరు, బెజవాడ పట్టణములలో బియ్యము రేషనింగు పెట్టుదురనియు, కృష్ణాజిల్లాలో కావలసిన దానికన్న హెచ్చుధాన్యము గలదనియు అవసరము లేని, రాయలసీమకు ఈ మిగులు ధాన్యము రవాణాచేయబడుననియు తెలియవచ్చెను.

కర్నూలుజిల్లా సహకారసంఘ ప్రతినిధుల సమావేశం

కర్నూలు, ఆగస్టు 10:—

కర్నూలుజిల్లా హోల్‌సేల్ కో-ఆపరేటివు స్టోర్సు ప్రాథమిక స్టోర్సుయొక్క ప్రతినిధుల సమావేశము మొన్న సాయంత్రం రావుబహదూరు బి. పి. శేషారెడ్డిగారి అధ్యక్షతను జరిగెను. కర్నూలు సహకారసంఘములయొక్క డిప్యూటీ రిజిస్ట్రారను శ్రీ ఆర్. బాలకృష్ణయ్యగారు ప్రతినిధులందరిని ఆహ్వానించిరి.

జిల్లాకలెక్టరుగారను శ్రీ యం. శేషాద్రి ఐ. సి. యస్. గారు సమావేశమును ప్రారంభించుచు సహకారసంఘముల ప్రజలకొరకై యుద్ధసమయములలో ప్రజలకు చేయుచున్న కృషిని ప్రశంసించిరి. ప్రజలకు తిండి దొరకక కష్టపడుచున్న సమయములలో వస్తువులను దాచుకొని యొక్కటలాభములకే ఆసించుచున్నవారియొక్క పేర్లను తనకు తెలిపినచో వారిపై తగుచర్య తీసుకొనుటకు తాను ఎల్లప్పుడు సిద్ధముగా నున్నామనిరి.

తీర్మానాలు

కో-ఆపరేటివు ప్రాథమిక సొసైటీల యొక్క వ్యాపారము అభివృద్ధియగుటకు గాను సొసైటీయొక్క మూలధనముకంటె 8 యింతలు అప్పు యిచ్చుటకు రిజిస్ట్రారుగారు అనుమతి యివ్వవలెననియు, చేనేత పారిశ్రామికుల సంఘమువారు తయారుచేయుచున్న దుడ్డులను, స్టాండర్డుగుడ్డలగాను హోల్‌సేల్ కో-ఆపరేటివువారు తీసుకొని ప్రాథమికసొసైటీలకు పరఫరా చేయవలెననియు, జిల్లాలోనున్న 29 స్టోర్సుల తనిఖీలకు రాష్ట్రరిజిస్ట్రారుగారు ఒక సీనియర్ యిన్‌స్పెక్టరును ఉచితముగా యేర్పాటుచేయవలెననియు, తాలూకాధరల నిర్ణయ సలహాసంఘములకు కో-ఆపరేటివు ప్రాథమిక సొసైటీలనుండి ప్రతినిధులను ప్రభుత్వము తీసుకొనవలసినదనియు, కిరసనాయిలు యీ జిల్లాలో పంపకము సరిగా లేనందున జిల్లాకలెక్టరుగారు కడప, చిత్తూరు, బళ్లారి జిల్లాలకు గేయీ జిల్లాకు మధ్యయొక్క పరిస్థితిని తెప్పించి కో ఆపరేటివు సొసైటీలద్వారా ప్రజలకు అందునట్లు చేయవలెననియు, ప్రాథమిక స్టోర్సులలో స్త్రీల ప్రతినిధులు కూడ నుండుటకు యేర్పాటు చేయవలెననియు, కో ఆపరేటివు సొసైటి స్టోర్లకు సేల్సుటాక్సు లేకుండ ప్రభుత్వము చేయవలెననియు, జిల్లాలోనున్న కో ఆపరేటివు స్టోర్సులలో ప్రజలకు బియ్యము, కిరసనాయిలు మొదలగు వస్తువులు సరఫరా విషయములో కర్నూలు హనుమాన్ కో ఆపరేటివు సొసైటిమాదిరి యేర్పాటులు చేయవలెననియు మొదలగు తీర్మానములు గావింపబడెను. కాన్ఫరెన్సు నిన్నటితేదీనం సమాప్తినొందెను. జిల్లాలోనున్న 24 స్టోర్సులలో 20 సొసైటీల ప్రతినిధులు వచ్చియుండిరి.

వెద్దాపురంలో స్టాండర్డుగుడ్డ ఉత్పత్తి

వెద్దాపురం, ఆగస్టు 10.—

యీ పూటలో సుమారు 1000 చేనేత మగ్గములు పనిచేయుచుండెనని. యీ పూరవున్న సిల్కుమిల్లులు సరిగా పనిచేయనందునను మగ్గములలో చాలభాగము పనిలేకున్నందునను ఇచ్చటి దేవాంగులు యిబ్బందులు పడుచుండిరి. కాని యీ నెల మొదటితేదీనుంచి ఈ పట్టణము స్టాండర్డుగుడ్డ తయారుచేయు కేంద్రముగా గవర్నమెంటువారు ఏర్పాటు చేసినారు. అందుకు ఒక యారన్ ఆఫీసరును తన సిబ్బందిని ఏర్పరిచిరి. దీనివల్ల చాలమందికి పని కలుగవచ్చునని యూహింపబడుచున్నది.

7-8-48 తేదీనుంచి స్టాండర్డుగుడ్డ పన్నుతో సహా గజము 1 కి రు 0-7-1 చొ॥ అమ్ముచున్నారు.

బందరు జాతీయకళాశాల వర్కుషాపు

మునిసిపాలిటీవారే నిర్వహించెదరు

(మా విలేఖరులవద్దనుండి)

బందరు, ఆగస్టు 10:—

ఆంధ్రజాతీయ కళాశాలకు చెంది ప్రస్తుతము బందరు మునిసిపాలిటీవారిచే అద్దెకు తీసుకొనబడి నడపబడుచున్న ఇంజనీరింగు వర్కుషాపును లోగడ మునిసిపల్ కౌన్సిలు నిర్ణయ తీర్మానముల ప్రకారం బందరులోని ఆంధ్రసైన్‌టిఫికు కంపెనీవారికి అద్దెకిచ్చుటకు ఏర్పాటుచేసి, అగ్రిమెంటు వ్రాయుటకు మునిసిపల్‌కౌన్సిలు ఒక సబుకమిటీని ఏర్పాటుచేసియుండిరి. సబుకమిటీవారి డ్రాఫు అగ్రిమెంటు నిన్న సాయంకాలం జరిగిన మునిసిపల్ కౌన్సిలు మీటింగునందు పరిష్కారమునకు వచ్చెను.

ఆ మీటింగుకు చైర్‌మన్ గారు అధ్యక్షత వహించిరి. ఈ సందర్భమునసే కొంతమంది వ్యక్తులు వర్కుషాపును తమకు గుత్తకిప్పించవలెనని కోరుతూ పంపిన పిటిషన్‌లుకూడా విచారణకు వచ్చెను. తీవ్రచర్చ జరిగిన తర్వాత కౌన్సిలు వారు సబుకమిటీవారి డ్రాఫు అగ్రిమెంటును త్రోసివైచిరి. మునిసిపాలిటీవారు వర్కుషాపును ఎవరికి అద్దెకు యివ్వరనియు వారే నిర్వహించెదరనియు తెలియుచున్నది.

కృష్ణాకలెక్టరు ఆఫీసుబిల్డింగులు రక్షణస్థలములు

బందరు, ఆగస్టు 10:—

15-8-48 తేదినుంచి బందరులోని చిలకపూడిలోయున్న కృష్ణాకలెక్టరు ఆఫీసు బిల్డింగులు రక్షణస్థలముగా జిల్లామేజస్ట్రేటుగారు నోటిఫైచేసిరి. కలెక్టరు ఆఫీసులో పనియున్నవారు అచ్చట నిర్ణయించబడిన ఆఫీసరువద్ద పర్మిటు తీసుకొని వెళ్లవలెను. రూల్సుకు వ్యతిరేకించిన డిఫెన్సుచట్టము క్రిందను శిక్షింపబడుదురని జిల్లామేజస్ట్రేటుగారి ఉత్తర్వు శాసించుచున్నది.

కృష్ణాజిల్లాబోర్డు పునర్నిర్మాణము

బందరు, ఆగస్టు 10:—

కృష్ణాజిల్లాబోర్డు పునర్నిర్మాణము 1944 సం॥ము మార్చి ఆఖరువరకు జరుగదని తెలియుచున్నది. ప్రస్తుతము కృష్ణాబోర్డు స్పెషల్ ఆఫీసరుగారి పర్సనల్ అసిస్టెంటు ఉద్యోగవ్యవధిని యింకా ఆరుమాసములు పొడిగించమని ప్రభుత్వమునకు సిఫారసుచేయబడినదని తెలియుచున్నది.

హిందూపురంలో రేషనుకార్డుల పంపకము

హిందూపురము, ఆగస్టు 9:—

నిన్నటినుండి స్థానిక తహసీల్దారుగారు హిందూపురములోని ప్రభుత్వోద్యోగులకును గౌరవమైన కుటుంబములవారికిని మిలిటరీలో చేరిన నౌకర్లు కుటుంబములవారికిని రేషను కార్డులు పంచిపెట్టిరి.

పురప్రజలకును త్వరలోనే కార్డులు పంచిపెట్టబడుననియు, తమ గృహములో బియ్యము నిలవలేదు అని గ్రువపరచిన వారలకే రేషనుకార్డు లివ్వబడుననియు తెలుస్తున్నది.

డ్వాకుకేంద్రంలో బట్టలపంపకము

హిందూపురము, ఆగస్టు 9:—

నిన్నటిరోజు పెనుగొండ డివిజనలు ఫ్యామిన్ రిలీఫు కమిటీవారిచే వసూలుచేయబడిన ధనముతో కొట్టించిన 2000 చొక్కాగుడ్డలు కొత్తచెరువు రోడుకేంద్రంలో దీనబాలురకు పెనుగొండ సబ్‌కలెక్టరు శ్రీ ఎ. ఎస్. నాయర్‌గారు పంచిపెట్టిరి.

తెనాలిలో స్టాండర్డుగుడ్డ

తెనాలి, ఆగస్టు 9:—

గుళ్ళపూరుజిల్లా కో-ఆపరేటివ్ రిజిస్ట్రారుగారు, వారిబృందమువారు తెనాలిచేనేత పారిశ్రామికకేంద్రములో చేనేత స్టాండర్డు క్లాతును చౌకధరలకు అమ్ముట ప్రారంభించిరి.

భీమవరంలో వర్షాలులేవు

ఆగస్టు 10:— ఈ ప్రాంతములో ఇటీవల వర్షములు బొత్తిగాలేవు. ఎండలుమాత్రము మిక్కిలి తీవ్రముగా కాయుచున్నవి. వర్షములేని హేతువుచేత ఊడ్చిన చేలు అంతయేపుగా పెరుగుటలేదని రైతులు ఆందోళన జెందుచున్నారు. ఈ కారణముచేత ఈ యేట పంటలుకూడ అంత తృప్తికరముగా ఉండవేమో అని తలంచబడుచున్నది.

ఈ ఎండ ఉడుకువలన, ఆంటు జ్వరములు విస్తారముగ వ్యాప్తము కాగలవని పెద్దలనుచున్నారు. ఇప్పటికే అచ్చటచ్చట కలరా, మసూచికములు అంకురించుచున్నట్టుకూడ తెలియుచున్నది.

తాడేపల్లిగూడెంలో వర్షాభావంవల్ల పంటలకు నష్టం

ఆగస్టు 8:—వర్షములు రెండుమాసముల నుండి యీ ప్రాంతమందు లేకపోవుటచే యీ తాలూకాలోని మెట్టప్రదేశములందలి పశువులకు త్రాగుటకు నీరులేదు. మెరక సస్యములు ఎండిపోవుచున్నవి.

ఆంధ్రరాష్ట్రఎల్. ఐ. ఎం. ల కాన్ఫరెన్సు

ఏలూరు సమావేశం వివరాలు

(మా విలేఖరుల వద్దనుండి)

ఏలూరు, ఆగస్టు 9:—

12 వ ఆంధ్రరాష్ట్ర ఎల్. ఐ. ఎం. ల కాన్ఫరెన్సు మొన్న శని, ఆదివారములలో హిందూ యువజనసంఘ భవనమున, శ్రీ వి. వి. సుబ్బారావు ఎల్. ఐ. ఎం. గారి అధ్యక్షతను జరిగియుండెను. మహాసభకు, అన్ని జిల్లాలనుండి సుమారు 100 మంది ప్రతినిధులు వచ్చిరి.

ఆహ్వానసంఘాధ్యక్షులైన శ్రీ రావుసాహెబు దామరాజు వెంకట్రావుపంతులుగారు (మ్యూనిసిపల్ వైద్యుడు) దేశీయవైద్యప్రాముఖ్యతను గూర్చియు, ప్రభుత్వమువారు, ఎల్. ఐ. ఎం. లను, ఎల్. ఎం. పీ లను భేదభావముతో మాచుచుండుటను గూర్చియు వివరించిరి.

అనంతరము, ఇండియను మెడికల్ స్కూలు ప్రిన్సిపాలైన శ్రీ డా॥ పి. వి. కృష్ణరావుగారు, ప్రభుత్వము ఆయుర్వేదమును ప్రోత్సహింపవలసిన అవసరమును గురించి, తమ ప్రారంభోపన్యాసమందు నుడివిరి.

అధ్యక్షుని ప్రసంగము

తరువాత మహాసభాధ్యక్షులైన శ్రీ డా॥ వి. వి. సుబ్బారావుగారు ప్రభుత్వమువారు ఇండియను మెడికల్ కాలేజి స్థాపించినదాది, యల్. ఐ. యం. ల చరిత్ర యంతయూ పూర్తిగ వివరించి, యల్. ఐ. యం. లు, ఎట్లు ప్రభుత్వమువారిచే సవతిపిల్లలవలె చూడబడుచున్నదియు, ఎట్లు అలోపతి వైద్యుల కన్న, అనేక విధములుగ తక్కువగ పరిగణింపబడుచున్నదియూ వివరించుచూ, వీరికి, ప్రభుత్వమువారు ఎల్. ఎం. పీలతో సమానహోదా యొసంగువరకూ ఎల్. ఐ. ఎం.లు ఆందోళన చేయవలయునని నుడివిరి.

తీర్మానాలు

ఆంగ్లవైద్యులు లేనందున మూసివేయబడిన ప్రభుత్వస్థానిక సంస్థలఆసుపత్రులన్నియూ, మరలతెరచి, వాటిని ఆయుర్వేదఆస్పత్రులు గామార్చవలయుననియూ, ఆ ఆస్పత్రులకు ఎల్. ఐ. ఎం. లనే నియమింపవలెననియు, ఎల్. ఐ. ఎం. పరీక్షను శాస్త్రనిపుణుల కమిటీవారినుండి, కమీషనర్ ఫర్ గవర్నమెంటు ఎగ్జామినేషన్సుకు ట్రాన్సఫరు చేయుట కూడదనియూ, ఆ పరీక్షలను జరుపు బాధ్యత ఎప్పటివలెనే నిపుణుల సంఘమునకు సంక్రమింప జేయవలెననియు ఆయుర్వేద సర్వీసులో ఎల్. ఐ. ఎం. లకు 2 వ గ్రేడువారంటు అనుమతించి వచ్చు హోదాక్రింద మార్పు చేయుట ఎల్. ఐ. ఎం. లందరికీ అవమానకరమనవిషయము గాన, వెంటనే ప్రభుత్వమువారు ఆ తర్వాల నుపసంహరించుకొనవలెననియూ తీర్మానించిరి. ఇంకనూ మరికొన్ని తీర్మానములు చేయుటతో మహాసభ ముగిసెను.

పేరాలలో హిందూ ముసల్మానుల వివాదం

చీరాల, ఆగస్టు 10:—

పేరాలలో హిందూముసల్మానుల వివాదమువలన గ్రామములో ఒకసెలవరకు లైసెన్సులేకుండా ఎవరు ఊరేగింపు జరుపరాదని తెనాలిపోలీసు డిప్యూటీసూపరింటెండెంటుగారు పోలీసు ఆక్షక్రింద ఉత్తరువులు ప్రకటించియుండిరి. నాటినుండి పేరాలలో ప్రథల ఊరేగింపులు నిలిచిపోయినవి. హిందువుల తరపున కొందరు ప్రముఖులు మహమ్మదీయుల తరపున నారినాయకులను ప్రతివారులుగ చేర్చుచూ, తమకు మహమ్మదీయులు చెప్పెడి మసీదువద్ద మేళములతో ఊరేగింపు తీసుకొని వెళ్లు హక్కుగలదని బాపట్ల మునసిఫ్‌కోర్టులో దావావేసిరి. ఆ దేవిధంగా మహమ్మదీయులు హిందువుల మీద నారి ప్రముఖులను ప్రతివాదులుగ చేర్చి బాపట్ల మునిసిఫ్‌కోర్టులో దావావేసిరి. మసీదులవద్ద మేళములతో ఊరేగింపుచేయు ఆచారము లేదనియు, హిందువులు అందును భిన్నముగా చేయుట తమమత సాంప్రదాయమునకు విరుద్ధమనియు, హిందువులు పేరాలలో తమ మసీదులవద్ద మేళములతో ఊరేగింపు జరుగకుండునట్లు నిషేధించుచూ డిక్రీయిప్పించుమని మహమ్మదీయులు తమ ప్లయింటులో కోరినట్లు తెలియుచున్నది.

పెనుకొండ తాలూకా గ్రామోద్యోగుల సంఘము

పెనుకొండ, ఆగస్టు 9:—

ఈ తాలూకా గ్రామోద్యోగుల మహాజనసభ 6 వ తేదీ శ్రీ నరసింహారెడ్డి అధ్యక్షతను జరిగెను. శ్రీ టి. నరసింహారెడ్డిగారు అధ్యక్షులుగను, శ్రీ లక్ష్మీనరసింగరావుగారు కార్యదర్శిగను, శ్రీ పి. అప్పిరెడ్డి, శ్రీ కె. శ్యామరావుగార్లు మరిముగ్గురు కార్యనిర్వాహకసభ్యులుగను ఏకగ్రీవముగా ఎన్నుకొనబడిరి.

శివరావుపేట రైల్వే స్టేషను కేసుఅప్పీలు

కొందరు ముద్దాయిల విడుదల

ఏలూరు, ఆగస్టు 9:—

గత ఆగస్టు 17 వ తేదీని భీమవరంవద్దనున్న శివరావుపేట రైల్వేస్టేషనును తగులపెట్టినారని, పశ్చిమగోదావరి స్పెషల్ మేజస్ట్రేటు గారిచే విధింపబడిన శిక్షలపై త్రియుగులు 1 భూపతిరాజు సుబ్బలేకరాజు, 2 అల్లుబోయిన ఘటోత్కచుడు, 3 ఆచంట మహంకాళి, 4 గొట్టుముక్కల రామచంద్రరాజు, 5 షేక్ ఆలీ, 6 అయ్యగారి సుబ్బారాయుడు, 7 గొట్టుముక్కల వెంకట్రామరాజు, 8 గోకరాజు సూర్యనారాయణ, 9 గొనేరాజు వెంకటపతిరాజుగార్లు దాఖలుచేసిన అప్పీలులో ప. గోదావరి జిల్లా సెషన్సుజడ్జిగారు, భూపతిరాజు సుబ్బలేకరాజు, ఆచంట మహంకాళి, గొట్టుముక్కల రామచంద్రరాజు, గోకరాజు సూర్యనారాయణ, గోకరాజు వెంకటపతిరాజు గార్ల శిక్షలను ఖాయము చేయుచునూ, మిగిలినవారి అప్పీలు అంగీకరించి కదలిపేయుచువారిని నిన్న తీర్పొసంగిరి.

తెనాలి రాజకీయఖైదీల విడుదల

తెనాలి, ఆగస్టు 9:—

తెనాలిలో ఇండియారక్షణ చట్టము ప్రకారము లోగడ శిక్షింపబడి తమ శిక్షాకాలమునంతయు గడపిన శ్రీమతి శాంతాదేవి అన్నపూర్ణాదేవిగార్లు రాయ వేలూరి జెయిలు నుండి విడుదల గాబడి నేడు తెనాలికి వచ్చిరి.

అరెస్టు — విడుదల

పత్తేనపల్లి, ఆగస్టు 10:—

నిన్న పోలీసువారు పత్తేనపల్లి తాలూకా కోటసెమలిపురి గ్రామములో వావిలాల గోపాలకృష్ణయ్య, మోర్తల అనురారెడ్డి (తాలూకా రైతుసంఘ కార్యదర్శి) గార్లను ఉదయము 11 గంటలకు 150 వ సెక్షను క్రింద డిటైనుచేసినామని, పిడుగురాళ్ల రమ్మన మని వెంటపెట్టుకొని తీసుకొని వెళ్లినారు. కొంతదూరంపోయి వారిసద్దనున్న కొన్ని కాకితములను తీసికొని వారిని వదలివైచిరి.

రెండు ఆత్మహత్యలు

నిడదవోలు, ఆగస్టు 10:—

సుమారు 4 రోజుల నుంచి తిండిలేదనే కారణముచే కాపుకులమునకు చెందిన దన్నపల్లి గంగమ్మ అనే 60 ఏండ్లవృద్ధురాలు నిన్న రాత్రి నిడదవోలు చెరువులోపడి చనిపోయెను. తదనంతరము ఈ వార్త తన కుమారుడు రమణయ్యకు తెలిసి, తాను కూడా నేటి యుదయమే కాల్వకు వెళ్లి ఆత్మహత్య చేసుకొనెనని తెలియుచున్నది. రమణయ్య తాపీ పనిచేసుకొనుచు జీవించుచుండెడివాడు.

ఆంధ్రరాష్ట్రకళావంతుల విద్యాసంఘం

తెనాలి, ఆగస్టు 10:—

పైసంఘముయొక్క సాధారణసభ్యుల సమావేశము 8 వ తేది గుంటూరులో శ్రీ చదలవాడ సుబ్బారాయుడుగారి అధ్యక్షతను జరిగినది. కళావంతుల సంఘములోని పేదవిద్యార్థులకు ఫస్టుఫారం మొదలు సూల్సులు ఫైనలు క్లాసువరకు సుమారు 30 మందికి రు. 500 ల రూపాయిలు జీతముల నిమిత్తం యిచ్చుటకు తీర్మానించిరి.

ఈ క్రిందివారిని నూతనకార్యవర్గసభ్యులుగా ఎన్నుకొనిరి.

అధ్యక్షులు శ్రీ గుడిసేవ సుబ్బయ్య ఉపాధ్యక్షులు యం. ముక్కంటి ప్రధాన కార్యదర్శి సిద్ధాభక్తుని వెంకటనారాయణ సభ్యులు చదలవాడ సుబ్బారావు దాసరి ఆదినారాయణ పినపాల వెంకటచలపతిరావు, గుంటూరు వెంకటరత్నం సహాయ కార్యదర్శి దాసరి వెంకటరత్నం సిద్ధాభక్తుని రాఘవేంద్రరావు యనమదల రామమూర్తిగార్లు.

తాడేపల్లిగూడెం తాలూకాలో కలరా

తాడేపల్లిగూడెం, ఆగస్టు 9:—

తాడేపల్లిగూడెం తాలూకాలోని పుల్లలపాడు, ముసుళ్ళగుంట, తోలకపల్లి గ్రామములలో యీవారములో సుమారు 10 మందికి కలరా తగిలి యిద్దరు మరణించినారు. చుదుమూరు, బువ్వనపల్లి, దొంతవరము, గ్రామములో 7 గురికి మసూచికము తగిలి యిద్దరు మరణించినారు. స్థానిక హెల్తు యిన్‌స్పెక్టరు సి. రామలింగేశ్వరరావుగారు తగు నివారణోపాయములు చేయుచున్నారు. జిల్లా ఆరోగ్యశాఖాధికారి శ్రీ పి. జి. నిత్యానందం పిల్లిగారు కూడ ఆయాప్రాంతములకు వెళ్లి తనిఖీ చేసి వచ్చినారు.

కీ॥శే॥ పక్కా సుబ్బారావుగారు

పిఠాపురం, ఆగస్టు 10:—

మొన్న సాయంకాలం పిఠాపురంలో వర్తకప్రముఖులు పక్కా సుబ్బారావుగారు 45 ఏట మరణించిరి.

లక్షలకొలది జనులకు ఉపయోగపడుచున్నది

మెకన్సిక్ మేనేజరు, మద్రాసు. "నేను యీ కంపెనీ వైద్యశాలకువెళ్లి వీరికి లభించిన వేలకొలది యోగ్యతాపత్రములను చూచితిని" **హకీము ఎం. వి. రజిక్ కరాచి.** "అనేక వ్యాధిగ్రస్థులు ఈ మందును ఉపయోగించుటచే గుణముగలిగినది" **వైద్యపండిత ఎ. డి. శర్మ పాట్నా సిటీ.** "దీనికి సరియైనమందు లోకములో వేరేలేదు." "**హకీమ్ ఎ. ఎచ్. కాన్‌జమాగిర్ బాద్**" ఆశ్చర్యము గలిగించు గుణము ఈమందులో యున్నది.

గ్యారంటీ:

ఈ మందుచే మీకు గుణము గలుగనిచో మందు ధరను మీకు వాపసు చేసెదను. వేలకొలది డాక్టరులు దీనిని శిఫారసుచేయుచున్నారు.

నేను నేటివ్ డాక్టరునుగాను, ఆంగ్లేయవైద్యుడనుగాను, చెడునడతలచే రాత్రులయందు యింద్రియ స్కలనమై తుదకు పుంస్త్వమునుకూడ పోగొట్టుకొనుస్థితికి వచ్చితిని. రహస్యముగ వేలకొలది డాక్టరులవద్ద చికిత్స పొందియు గుణములేకపోయెను. అదృష్టవశాత్తుగ పెసావరులో ఒక మహాత్ముని దర్శించు భాగ్యము నాకు గలిగినది. నేను అతనికి నా దేహస్థితి పూర్తిగా, వివరముగా తెలిపితిని. ఆ మహాత్ముడు నాయందు కనికరించి, **నేవింమటకు ఒక మందును, పైపూతకు ఒక మందును** తయారుచేయు పద్ధతిని చెప్పిరి. నేను అట్లేచేసి ఉపయోగించుటకు మొదలుపెట్టితిని.

7-వ దినమే నాయందు క్రొత్త యౌవనము గలిగింది. కొన్ని మోతాదులను నేవించిన వెంటనే యింద్రియస్కలనము నిలిచెను. 21 దినములు మందు నేవించితిని. దినమునకు 4 శేరులపాలు తీర్ణము చేసుకొనశక్తి కలిగెను. కండ్లలో ప్రకాశమును ముఖమునందు వర్చస్సు గలిగెను. బలము, వీర్యశక్తి పొందినాను. జనుల మేలుకొరకు నే నీప్రకటనచేస్తాను. పుంసత్వమును గోలుపోయి, వేలకొలది రూపాయలు ఖర్చుచేసి, గుణముపొందనివారీ ఔషధమును నేవించిన తప్పక గుణము గలుగును. దీనిధర చాల తక్కువ. విదేశీయ అర్డరులతో అడ్వాన్సు పంపవలెను. జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

ప్రశంసాలేఖ

కెప్టెన్ బి. హెచ్. భార్డా ఐ.ఎం.ఎస్. కాణాఘాట్, (అస్సాం).

యిట్లా వ్రాశారు:— సంసారసుఖం అనుభవింపలేనివారికి నేను దీనిని శిఫార్సు చేయుచున్నాను. ఈ ఔషధాలు మానవశరీరంమీదవిధ్యుచ్ఛక్తివలె అద్భుతంగా పనిచేయును. నేను రెండ్రోజు విదేశ ఔషధాలను వారోగులకు వాడాను. కాని ప్రయోజనం లేకపోయింది. కేవలం ఇండియాలోతయారు చేయబడిన ఔషధాలపై నమ్మకమే లేదు. కానీ ఈ మందులు మాత్రం నమ్మకం పుట్టించినవి.

యౌవ్వనమిచ్చు మాత్రలు 21 దినములకు రు. 3/8/- పైపూతకు ఉపయోగించు తైలము రు. 4/-

వివరములకు, Manager,

DARUL-SHAFA GOLIAN (REGD.) A. P. M. BATALA, N. W. R. PUNJAB.

దరుల్ - షాఫా గాలియన్ (రిజిష్టర్డు) ఎ. పి. యం., బాటాల, పంజాబు.



గోద్రెజ్ టాయిలెట్ సబ్బులయొక్క సరసమైన చిల్లరధరలు

నెం. 1	... ...	ఒక బిల్ల	రు. 0-9-0	టర్కిష్‌బాత్	పెట్టె రు. 2-8-0
నెం. 2	... ...	,,	రు. 0-6-6	షేవింగ్ స్టిక్	1 స్టిక్ రు. 0-9-0
పల్మ	... ...	,,	రు. 0-5-0	షేవింగ్ రౌండు	1 రౌండు రు. 0-5-0
ఫ్యామిలీ	... ...	3 బిల్లలు	రు. 0-8-0	దండనం	1 బిల్ల రు. 0-6-0

కష్టమ్సు, అక్‌ట్రాయ్, లేక టెర్మినల్ పన్ను వసూలుచేయుటకు పట్టణములలో వెలలు కొంచెము హెచ్చుగానుండును.

'యువకవిరాజు' బిరుద ప్రధాన

బెజవాడ, ఆగస్టు 9:—

ది 8-8-1948 వ తేదీన శ్రీ పిల్లా వెంకటరత్నం పాత్రుడు గారి "యువకవిరాజు" బిరుదప్రదాన సందర్భమున శ్రీవారి గౌరవార్థము ఒక బహిరంగసభ నగరాల యువజనసంఘఆధ్వర్యమున శ్రీ శిష్ట్లా లక్ష్మీకాంతశాస్త్రులుగారి అధ్యక్షతను జరిగెను. కవిగారు తమ కావ్యమగు "విజయకుమారము" పూర్తిపఠన గావించిరి. సంఘము తరపున ఒక సన్మానపత్రము కార్యదర్శి యగు శ్రీ రాయినరాములు పాత్రుడుగారిచే సమర్పింపబడెను. శ్రీ నందిగం వేంకటదాసుగారిచే తయారుచేయబడిన ఒక బంగారపు ఉంగరము శ్రీ రాంపిల్లపైను అప్పలస్వామిగారిచే కవిగారికి బహూకరింపబడెను. సభలో శ్రీ సత్యాల వర్సిబాబుగారిచే నగరకులనరిత్ర చదువబడెను.

బెజవాడకు కవిసన్మానర్థం ఏర్పాటులు

బెజవాడ, ఆగస్టు 9:—

తెనుగుపల్లి, గడుగ్గాయి, అనాంకారపూజ, దండయాత్ర కెరటాలు మొదలుగాగల గ్రంథములు రచించిన వేదాంతకవిగారికి బెజవాడపౌరులు సన్మానం చేయ నిశ్చయించి పదరు సన్మానసంఘమునకు అధ్యక్షులుగా డాక్టరు జంధ్యాల దక్షిణామూర్తిగారిని ఎన్నుకొనిరి.



తన "కర్తవ్యాన్ని"

నెరవేర్చడమే మానవునియొక్క అత్యుత్తమ ఆదర్శము. భూతకాలాన్ని గురించి అనుకొని గాని భవిష్యత్తుకై వేచియుండి గాని ప్రయోజనం లేదు. మీ భవిష్యత్తును కాపాడుకునేందుకు యిప్పుడే ప్రయత్నించాలి.

నేటి మీ కర్తవ్యాన్ని నెరవేర్చారా?

నేషనల్ ఇన్సూరెన్సు

కంపెనీ, లిమిటెడ్.

7, కౌన్సిల్ హౌస్‌స్ట్రీట్, కలకత్తా.

మద్రాసు బ్రాంచి: 362, చైనాబజారురోడ్, ఎస్ప్లనేడ్, మద్రాసు.

ఆంధ్రదేశ వార్తలు

(మా విలేఖరుల వద్దనుండి)

భీమవరం

ఆగస్టు 10:— భీమవరం రిజిస్ట్రార్ డివిజనల్ ఆఫీసరుగారైన శ్రీ ఐ. వి. శేషగిరి రావుగారు బెజవాడ, రెండవ గ్రైడ్ సబ్‌రిజిస్ట్రారుగా బదిలీ కాబడి నందున వారిస్థానే గుంటూరుజిల్లాలో తహశీల్‌దారు శ్రీ సి. వి. థామస్ గారు నియమింపబడిరి. శ్రీ థామస్ గారు నిన్నటిదినము చార్జి తీసుకొనిరి.

బందరు

ఆగస్టు 9:— శ్రీ యలమంచిలి నాగభూషణం చౌదరిగారు కృష్ణాజిల్లాకు పబ్లికు ప్రాసిక్యూటరు గవర్నమెంటు ప్లీడరుగా అప్పాయింటు చేయబడినందర్భమున శ్రీ చౌదరిగార్ని అభినందించుటకు పీరిమిత్రులు 7 వ తేదీని బందరు హిందూకళాశాల ఆవరణలో అల్పాహారవిందొసగిరి.

కర్నూలు

ఆగస్టు 9:—కర్నూలుజిల్లా మెడికల్ ఆఫీసరను ఖాన్ బహదూరు యస్. జి. హుసేనుగారి ఉద్యోగమును మరి యొక సంవత్సరమునకు యీ నెల 4 వ తేదినుండి పొడిగించినట్లు ప్రభుత్వమునుండి ఉత్తరవు వచ్చియున్నది. వీరి ఉద్యోగము పొడిగింపబడుటకు యిది మూడవసారి.

నరసారావుపేట

ఆగస్టు 9:—స్థానిక కలపవర్తకులు శ్రీ రెడ్డి రామసుబ్బయ్య సోదరులు తమ తల్లిగారు స్వర్గస్థులైనందున ఆమె జ్ఞాపకార్థము సుమారు 7 వేలమంది బీదలకు అన్నదానము జేసిరి.

వెనుకొండ

ఆగస్టు 8:—ఈ డివిజన్ సబ్‌కలెక్టరు శ్రీ వి. యస్. వాయక్ ఐ. సి. యస్. గారి సమక్షమున యీ తాలూకాలోని 52 కల్లంగట్లు ఏలము పాడబడినవి. గత సంవత్సరము కంటే, అన్ని అంగడులు, ఎక్కువ మొత్తమునకే పాడబడినవి.

రాజమహేంద్రవరము

ఆగస్టు 9:—8 వ తేది సాయంకాలము, శ్రీ రెబ్బాప్రగడ సుబ్బారావుగారి ఇంట్లో, శ్రీ విస్సా అప్పారావుపంతులుగారి అధ్యక్షతక్రింద లలితకళాపరిషత్తువారి కార్యనిర్వాహకవర్గ సభ జరిగెను. శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహకవిగారి స్వీయచరిత్ర చదువబడెను. వకనెలలోపుగా రిపోర్టు పంపుట కొక కమిటీని పరిషత్తువారు ఏర్పాటు చేసిరి.

ప్రేమలేఖలు

పీటిలో వర్ణ పులకరింపజేసే రహస్య ప్రేమ లేఖలు కలవు. రహస్యంగా చదువుకోటానికి మంచి పుస్తకం. రెండు వేల కాపీలు ఒక నెలలో అమ్ముడుపోయినవి. కొద్ది ప్రతులు మాత్రమే మిగిలియున్నవి. త్వరపడుడు.

ఎం. ఓ. ద్వారా వెల అ. 12/—వి. పి. ద్వారా రు. 1-4-0

ఉచితము:—ప్రతి ఆర్డరుతోను అందమైన పోజులలో తీయబడిన నుదిటిమీద బొట్టుల చిట్టు ఒకటి ఉచితంగా పంపబడును. 11 (2-79)

KARTAR SINGH ATISH,
Lal Chowk, (3) Lahore.

కాశ్మీర్
దగ్గులమోహనివారిణి

అగస్టు 10:—ఆర్యవైశ్య మహాసభ ఉత్తర సర్కిలు కమిటీవారు 1948-44 సంవత్సరమునకు 88 మంది బీదవైశ్యవిద్యార్థులకు రు. 1619-4-0 విద్యార్థి వేతనముల నిచ్చిరి. దానకర్ణ నాళం రామలింగయ్యగారి మరణమునకు సభవారు చింతిల్లుచు సానుభూతి తీర్మానమును గావించిరి.

తాడేపల్లిగూడెం

ఆగస్టు 7:— కాళీపట్నము కేసులో సుమారు సంవత్సరము క్రితము అరెస్టు కాబడిన ముద్దాయీలలో నుమారు 22 మంది యీ తాడేపల్లిగూడెం సబ్‌జైలునుండి నేడు జామీనుమీద విడుదల కాబడిరి.

ఆగస్టు 8:-ఈ తాలూకాలోని చేబ్రోలు ఉప్పాకపాడు గ్రామములలోని పశువులకు కింక జబ్బులు తగిలి చనిపోవుచున్నవి స్థానిక వెటరినరీ డాక్టరుగారు తగుచికిత్సలు చేయుచున్నారు.

దూబచెర్ల

ఆగస్టు 9:—

జూలై 28 వ తేదీ రాత్రి యీ గ్రామమునసబు మల్లాది సుబ్బయ్యగారు గస్తీ తిరుగుచుండగా వారిని కొట్టుటకు ప్రయత్నించిరను ఆలోపణపై (1) ఒంకదారి కృష్ణమూర్తి, (2) కొత్త వెంకట్రాజు, (8) దోనిపోతురాజు, (4) గులిపెందల వెంకన్న, అనువారలుఅరెస్టుచేయబడి జామీనుమీద విడుదల కాబడిరి.

బెజవాడ

ఆగస్టు 9:— బెజవాడ గాంధినగరములో హిందూ మహాసభాధ్యక్షులను సాధకార్కారుగారి పేర ఒక గ్రంథాలయము స్థాపించబడెను. ఆ గ్రంథాలయ ప్రారంభోత్సవము సుంకర వెంకటప్పయ్యచౌదరి బి. ఎ. బి. యల్. గారిచే జరుపబడెను. భారతవీర నూరిపెద్ది కృష్ణమూర్తి గారిఅధ్యక్షతను సభ జరిగి అందు అబ్బరాజు వేంకట క్ష్మీనరసింహంగారు అధ్యక్షులుగాన పొట్లూరి నాగేశ్వరరావుగారు ప్రధాన కార్యదర్శిగాను సరిదె శ్రీ రామమూర్తి గారు సహాయకార్యదర్శిగానును మరిఅయిదుగురు కర్కింగసమితి సభ్యులను పైలయిన కరి పాలకవర్గముగా ఎన్నుకొనిరి.

గుంటూరు

ఆగస్టు 9:—నిన్న సాయంకాలము తూనుగుట్లవారితోటలో తక్కెళ్లపాడు గ్రామస్థులు, శ్రీయుత చేబ్రోలు రామస్వామి, గౌరవ మెజిస్ట్రేటుగారికి రావుబహదరీ జాగర్లమూడి కృష్ణస్వామిచౌదరిగారికి గొప్ప తేనేటివిందొసంగిరి. జిల్లాకలెక్టరు, జిల్లాజడ్జీ, తదితర ప్రముఖులు విచ్చేసిరి.

నూళ్ళూరుపేట

ఆగస్టు 9:— "ఆరోగ్య, అధికాహారోత్పత్తి వారం" సందర్భమున ఈనెలం శ్రీ కనుపర్తి వెంకటసుబ్రహ్మణ్యం, యం.ఏ, యల్.టి. గారి అధ్యక్షతను జరుపబడిన శిశుప్రదర్శనములో ఒక యానాదిబిడ్డకు ఒక వెండి "కప్" ప్రథమబహుమతిగా ఇవ్వబడెను.

రాజోలు

ఆగస్టు 9:—చిరకాలమునుండి యుపాధ్యాయులుగానుండి పదవినుండి విరమించిన శ్రీ యిలపకుర్తి గరగ్రాజు పంతులుగారిని సన్మానించుటకు 8 వ తేదీని రాజోలు పురమందిరమున డిస్ట్రిక్టుమునసబుగారగు శ్రీ కె సుబ్రమణ్య చౌదరిగారి అధ్యక్షతను ఒక పెద్దసభ జరుపబడెను. పలువురు పెద్దలును శ్రీ గరగ్రాజు పంతులుగారి శిష్యులును ఆయన సుగుణగణములనుగూర్చి ప్రసంగించిరి శ్రీ బో. భీమన్నకవిగారు రచించిన "అఖండతాండవము" అను చిన్న పద్యకావ్యమును శ్రీ గరగ్రాజుపంతులుగారికి కృతిచేయబడినది. అంత్యమున శ్రీ కొమ్మూరి సత్యనారాయణమూర్తిగారు రచించిన "భారతవీరుడు" అను దేశాంకనాటకమును వారు స్వయముగ నటించిరి.

రాయలసీమకు వైద్యసహాయం

ధన్వంతరి సేవాదళానికి వైద్యులు కావలెను

(మా విలేఖరులవద్దనుండి)

నాపడా, ఆగస్టు 8:—

ధన్వంతరి వైద్యదళాధిపతి డా॥ ప్రకాశ చంద్ర శతపతిగారిట్లు వ్రాయుచున్నారు:- రాయలసీమ వాసుల స్వాస్థ్యమును చక్కబెట్టుటకుగాను ఆంధ్రాయుర్వేద వైద్యమండలివారు ధన్వంతరి సేవాదళమనే పేరుతో కొంతమంది ప్రజాసేవాభిలాషులను వైద్యులను పంప నిశ్చయించినారు. కాన మానవసేవయే పరమావధిగా పెట్టుకున్న వైద్యులు దళములో చేరగావలెనని ప్రార్థిస్తున్నాను. ఏతేంచేవైద్యులకు సంచారపు భత్యములు భోజనపుఖర్చులు యిచ్చెదరు గాన ఆంధ్రరాష్ట్రములోని వైద్యవరులు యీ మహత్తర సేవాకార్యమునకు రావలెనని కోరుచున్నాను. రాగోరేవైద్యులు ఈ 25 వ తారీకులోగా డా॥ ప్రకాశచంద్ర శతపతి, కేరాఫ్ ఆంధ్రవైద్యమండలి, కార్యదర్శి ఏలూరునకు తెలియపర్చవలెను.

నెల్లూరులో హర్తాలు

నెల్లూరు, ఆగస్టు 10:—

నిన్న మహాత్ముని యితర నాయకులను అరెస్టుచేసిన దినమగుటవలన నెల్లూరు పురమున కాఫీహోటలు, సాపులు, అంగళ్లు మూసుబడినవి.

విద్యార్థులు కొందరు పాఠశాలలకుపోలేదు కొందరు విద్యార్థులను అరెస్టుచేసి విడుదల చేసిరి.

శ్రీ కాకు సుబ్బరామిరెడ్డి, బొక్కా సుబ్బయ్య, మల్లూరి వెంకటశేషయ్య, కె క్ష్మీనరసింహంగార్లను అరెస్టుచేసిరి. వీరు ప్రస్తుతం యున్నారు.

శ్రీ అగుతు సుబ్బారెడ్డిగారికి శిక్ష

తెనాలి, ఆగస్టు 9:—

తెనాలితాలూకా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అగుతు సుబ్బారెడ్డిగారు చర్చిల్ బుర్రకథ వ్రాసినాడని స్పెషల్ మేజస్ట్రేటుగారు విచారించి శ్రీ సుబ్బారెడ్డి గారికి 6 మాసములు కఠినశిక్ష విధించిరి వీరిపై లేబడిన రైల్వేకేసు విచారణలో నున్నది.

నర్సాపురంలో అరెస్టులు

నర్సాపురం, ఆగస్టు 9:—

నిన్నరాత్రి (1) సాయి వెంకట్రామయ్య (2) ఈడ్పుగంటి పూర్ణచంద్రరావు, (8) కాట్రేపుల పల్లి సుబ్బారావుగార్లను 25 యిండియా రక్షణ చట్టము ననుసరించి పాలకొల్లులో అరెస్టుచేసి నర్సాపురం తీసుకొనివచ్చి సబ్‌జైలులో వుంచిరి.

రాజకీయఖైదీ విడుదల

వుయ్యూరు, ఆగస్టు 7:—

నిషిద్ధవాఙ్మయం తనవద్ద యుంచుకొనినందులకు 6 మాసముల శిక్ష పొందిన శ్రీ ఎర మీన్ గారు ఆలీపూరు జైలులో శిక్షాకాలం గడిపి 4 వ తేదిన విడుదలయై ఇచ్చటికి వచ్చిరి.

ఆంధ్రరాష్ట్ర జాతీయవిద్యార్థుల మహాసభ

గుంటూరు, ఆగస్టు 9:—

ఆంధ్రరాష్ట్రజాతీయ విద్యార్థులమహాసభ సమావేశం 8 వెల 21,22 వ తేదీలలో గుంటూరులో జరుగును. కలకత్తా విశ్వవిద్యాలయమునకు చేరిన ప్రొఫెసరు హుమాయున్ కబీరుగారు అధ్యక్షతవహింప ఆహ్వానింపబడిరి. సభను ప్రారంభింప శ్రీమతి భారతీదేవి రంగాగారికి పతాకోత్సవం జరుప సి. వెంకటేశ్వర్లుగారికి ఆహ్వానం లంపబడినవి.

కర్నూలుకు బియ్యంకోటా హెచ్చింపు

కర్నూలు, ఆగస్టు 11:—

కర్నూలు జిల్లాకు యిస్తుడు యిచ్చబడుచున్న 650 టన్నుల బియ్యము కోటాను 1650 టన్నులకు ఆగస్టు నెలకు మాత్రము హెచ్చించబడినట్లును, యికమీదట ప్రతి నెల 1400 టన్నులు యివ్వబడునని ప్రభుత్వమువారు చేసిన ఉత్తరువు గతవారం యిచ్చట అందినది.

కీ॥ శే॥ యస్. పార్థసారథి అయ్యంగారు

నెల్లూరు, ఆగస్టు 9:—

ఇచ్చటి వి. ఆర్. హైస్కూలు రిటైర్డు తెలుగు పండితులును విరాటపర్వమును వచన రూపముగ రచించినవారును అగు శ్రీ యస్. పార్థసారథిఅయ్యంగారు నేడు దినము వారి స్వగృహములో కీర్తిశేషులైరి.

తాకినాడ

ఆగస్టు 9:—8 వ తేదీ సాయంకాలము శ్రీ పక్ష యజుర్వేద హిందీ సంస్కృత పాఠశాల నవమ వార్షికోత్సవము శ్రీ వీరు పాట్ల రామశాస్త్రిగారి యధ్యక్షతవహింప ఆర్భాటమున జయప్రదముగా జరుపబడెను. కోమాండూరి శ్రీనివాసాచార్యులుగారు హిందూ మతోన్నత్యమును గూర్చి మాట్లాడిరి.

చర్చిల్-రూజ్వెల్టు-సంభాషణలు

(1-వ పేజి తరువాయి)

మిత్రమండలి విజయమున కిట్టి పరిస్థితి ఎంతయు శుభకరము, అని స్టాండర్డు పత్రిక వ్యాఖ్యానము చేసెను.

వైనారష్యాలు కూడ బ్రిటను అమెరికాలతోపాటు పాల్గొనుట సమావేశమే ఆదర్శ ప్రాయమైనది, అట్టి సమావేశము ద్వారా మిత్రదేశముల మధ్యగల ఐకమత్యము శత్రువుకు వెల్లడియగుట ప్రయోజనకరము,అని న్యూయార్కు టైమ్సు అను అమెరికను పత్రిక వాలొనుచున్నది. మిత్రదేశముల ఐకమత్యము యొక్క వెల్లడింపు, మిత్రమండలి ధర్మపక్షమునసే యున్నదని చాటింపు ఇవికూడ విజయమునకు సాధనభూతములు కాగలవన్న సంగతి మరవరాదని ఈ పత్రిక హెచ్చరిక.

హెరాల్డు ట్రిబ్యూన్ పత్రికకూడ ఈ ధోరణిలోనే వ్రాసినది. బాల్టిక్ దేశములు పోలాండు పీటివిషయమున రష్యా కోరు కోరికలుగాని, యూరోపు పశ్చిమభాగంలో బ్రిటను, ప్రజాస్వామిక ప్రభుత్వాభిమానరహితులతో చేతులుకలుపుచున్నదను ఆక్షేపణగాని, రష్యా బ్రిటను అమెరికా సంయుక్త రాష్ట్రములమైత్రికి భంగము కలిగించరాదు, అని ఈ పత్రిక హితవు.

కనడాప్రతినిధులతో చర్చిలు సంభాషణ

బ్రిటిషుమంత్రివర్గము తరపున చర్చిలు ఆంథెర్సనుగార్లు, కనడా యుద్ధమంత్రివర్గముతో నేడుదయం క్విబెక్ నగరములో 3 గంటలసేపు ఉభయ దేశములకు సంబంధించిన అంశములు యుద్ధ విషయములు మాట్లాడినియు, త్వరలో ఇటువంటి సమావేశము మరొకటి జరుగుననియు కనడాప్రభుత్వంవారు ప్రకటనచేసిరి.

ఏవే అంశములపై చర్చ జరుగునో చర్చిలుగారు విశదీకరించిరి. ఉభయదేశముల సైనికాధికారులు నేడు సమావేశమయ్యెదరు.

ఫ్రెంచి దాస్యవిమోచన సంఘమున ఉత్తరించువిషయంగూడ ప్రస్తావింపబడినట్లు తెలియుచున్నది.

యుద్ధానంతర సమస్యలు

విజయము దాపురించు చుండుట చేత యుద్ధానంతరసమస్యలు ఇదివరకు వలె మూరపు సమస్యలు గాక అవశ్య చర్చనీయములై యున్నవి. ఇవి కూడ చర్చిలు - రూజ్వెల్టుగార్ల సమావేశములో విరచాణకు వారచ్చును. వీటిని గురించి గూడ రష్యాతో ఒకంబడిక మూలమున శత్రుదేశములను జయించిన తర్వాత వాటిని నిరాయుధులనొనరించుట యనగా వాటి ఆయుధములను ధ్వంసము చేయుటకేకాదు, ఆయుధోత్పత్తి చెయ్యకుండ వాటి పరిశ్రమలను అదుపులో నుంచుకొనవలెను. నూతనాయుధములు కనిపెట్టకుండ గాస్త్రీయ విజ్ఞానమును అరికట్టవలెను, ఇట్లు కనిపెడచో, శత్రుదేశముల ఆర్థిక సౌఖ్యము కుటుంబముకలుగదు అని అట్లాంటిక్ చార్టరు ఇచ్చిన ఆభయమెట్లు సఫలమగును? ఇది గాక, పరిహర్తుల నిర్ణయము, శాశ్వతశాంతిస్థాపనకు రక్షణకు చేయవలసిన తంతు, యుద్ధనుబంధులు దేరదీసిన దేశములనే గాక బయలుదేరదీయునని అనుమానింపదగిన దేశములను కూడ శిక్షించుటవసరమా అను అంశము, ఇటువంటి సమస్యలనేకముకలవు.

రూజ్వెల్టుగారే క్విబెక్‌పోదురు

చర్చిలుగారిని కలసికొనుటకై రూజ్వెల్టుగారే క్విబెక్‌పోదురు. నేదీమాత్రము నిర్ణయము కాలేదు.

రూజ్వెల్టుగారు నేడు పసిఫిక్ కాన్సిలులో సమావేశమునకు హాజరగుదురు. జపానుతో యుద్ధము సాగించు అంశమును గూడ వారు చర్చిలుగారితో ప్రధానముగా ముచ్చటించుదురనుట కిది సూచన.

స్టాలిను రానికారణం

యుద్ధకార్యనిర్వహణములో నిమగ్నమగుటవల్ల తాను క్విబెక్ సమావేశమునకు రాజాలకపోతినని స్టాలిను సందేశము పంపినట్లు అమెరికను రేడియో వ్యాఖ్యాత ఎరుకపరచెను.

వాషింగ్టను, ఆగస్టు 12:—

చర్చిలుగారు మాంట్రియలు మీదుగా ఎక్కడికో పోయినట్లు కనడాండి వార్త వచ్చినది.

అనంతపురం జిల్లాబోర్డునకు ఎం అబ్దులు రహిమాను సాహెబుగారిని (గుంటకలు) సభ్యులుగ ప్రభుత్వంవారు నియమించిరి.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, ఆగస్టు 12:— 1-0 గం.

పవరను 1-కి	(బోళు ధర)	58-0-0
పవరను 1-కి	(చిల్లర ధర)	58-4-0
పెట్లా బంగారు	(తులం)	74-8-0
గోల్డు మూసా తులము 1-కి		78-12-0
నీమవెండి తులము 100-కి	(రేటు)	110-0-0
వెండి తులం 1-కి		1-1-9

స్థానిక వార్తలు

ఫిల్ము ల పన్ను

మదరాసు ఆగస్టు,12:—

ద. ఇ. ఫిల్ము చేంబరు ప్రతినిధులు బుధవారం ఉదయం ఇండియాప్రభుత్వం రిపబ్లిక్ న్యూబోర్డు సభ్యులను సర్. జాను సీహీగారినిచూచి సినిమాటోగ్రాఫ్ ఫిల్ములపన్ను విధించుటగూర్చి ఆస్తిమదింపులగూర్చితమకు గల యిబ్బందులను విన్నవించి వినతిపత్రము దాఖలుచేసిరి.

ఉద్యోగుల మార్పులు

చ. చల్లారావుగారు డిస్ట్రిక్టుకలక్టరు 3 నెలలు సెలవొసంగబడిరి. ఆర్ మెకెంటాషుగారు, సూపరింటెండింగు ఇంజనీరు సెలవు నుండిరాగానే ధవళేశ్వరం సర్కిలునకు నియమింపబడిరి.

వెల్లుల్లి ఎగుమతి నిషేధం

మదరాసు ప్రభుత్వంవారు యీరాష్ట్రం నుండి యితర రాష్ట్రాలకు నిలువసప్లయిసు కమిషనరు అనుమతిలేనిది వెల్లుల్లి రైలుమీద గాని, కాల్వ, సముద్రం, రోడ్లపైగాని ఎగుమతి చేయరాదని ఉత్తర్వుచేసిరి. పుదుకోట్ట, బంగనపల్లి సాందూరు, సంస్థానాలకు పంపవచ్చును.

సత్యమూర్తి సాగరు

పూండి రిజర్వాయరునకు సత్యమూర్తి సాగరు అని పేరు పెట్టమని కోరుచు తీర్మానించుటకై మదరాసు కార్పొరేషను ప్రత్యేక సభ జరపమని 14 గురు సభ్యులు కోరినందున 17 వ తేదీ 5 గంటలకు సభ జరుపుటకు మేయరు నిర్ణయించెను.

అదనపు పోలీసు

కోయంబత్తూరు జిల్లాలో కొన్ని గ్రామాలందు అదనపు పోలీసు దళమును ప్రభుత్వమువారు నియమించి, ఆఖర్చులను గ్రామస్తులివ్వాలని నిర్ణయించిరి.

మిల్లు స్టాండర్డు వస్త్రాల ఉత్తరువు నిబంధనల ప్రకారం లైసెన్సింగు ఆఫీసరు అంటే మదరాసులోని కమర్షలు టాక్సు ఆఫీసరనియు, వారికే యీ ఉత్తరువునకు సంబంధించి సంతవరకు జిల్లాకలక్టరు అధికారాలుండుననియు యీ వారం గజిటులో ప్రకటించబడెను.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, ఆగస్టు 12:—

(581 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

కొత్తరకం మెడికాపప్పు	ఆఫీసురకం
,, ,, ,,	82-8-0 83-4-0
వేరుసెనగనూనె(ఇంగ్లీషుకౌండి 500 పౌనులు గలది 1-కి చెక్కరకం	స్టాపలేదు
ఎక్స్‌పెల్లర్	164-0-0
టెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి	15-8-9
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కౌండి 500 పౌనులు గలది 1-వరకం	195-0-0

చక్కెర

కాన్పూరు	43-15-3	46-5-9

చరిత్రార్హమైన నామములు

విక్టోరియా రాణి స్వకీయ మదరాసు శాపర్స్ అండ్ మైనర్స్

ఈదిది ఇండియాలో ఆర్మీలో అతి పురాతనమైన ఇంజనీర్ల దళము. కొలుదొల్త 1760 లో మదరాసు సైన్యములోని—సాధారణ ప్రథమ కార్యనిర్వాహకులులైన పైనీర్లుగా ప్రారంభమైన యీ రెజిమెంటు—దక్షిణ ఇండియాలో యుద్ధములు సాగుతూవున్న కాలములో—అతి శీఘ్రముగా అభివృద్ధి చేయబడినది. 1831 లో "శాపర్స్-అండ్ మైనర్స్" అనేపేరు పెట్టబడినది; అనాటినుంచీ యీ రెజిమెంటు ఇండియాలో ఆర్మీకి సంబంధించిన—చీనా, బర్మా, జావా, పెర్షియా ఇరాక్, అబిసీనియా, ఈజిప్టు, సుడాన్, పాలస్తానము, ఫ్రాన్సు, బెల్జియం, అఫ్ఘనిస్థానము—యీ ప్రదేశములమీద సాగింపబడిన దండయాత్రలన్నింటిలో పనిచేసియున్నది. ఈ రెజిమెంటుకు సంబంధించిన అనేక దళములు—ప్రస్తుత యుద్ధములో—అనేక ప్రముఖ యుద్ధరంగములలో పాల్గొనియున్నవి. ఉదాహరణకు ఒక్కటి: ఇరిట్రియాలోనికి చొరుచుకొనిపోవు సమయములో తెరన్‌కుపోయే మార్గాన్ని సుగమము చేయడములో వీరు చరిత్రాత్మకమైన అసాధారణ కార్యమును సాధించారు. మార్గాన్ని అరికట్టడానికిగాను—కింద పెద్ద ఆహతముగల వొక పెద్దకొండచరియ నంతా మందుపెట్టిపేల్చి అడ్డముగా పడగొట్టారు. ఈ రస్తాను 48 గంటల కాలములో పునర్నిర్మాణ మొనరించడానికి శాపర్స్ అండ్ మైనర్స్ పూనుకున్నారు. అత్యాశ్చర్యకరమైన దీరతతో వారు విశ్రాంతిఅన్నదే లేకుండా దివారాత్రములు—యెదుట శత్రువులు అగ్నిగోళములు వర్షిస్తూవుండేకూడా లెక్కచేయకుండా పనిచేశారు. ఎన్నో ప్రమాదాలు సంఘటిల్లినాకూడా లెక్కగొనకుండా తెరన్‌కూ-దాంతోపాటు ఆయుద్ధంలో విజయానికి మార్గాన్ని పాచించారు.

విజయ యుద్ధాలు

పోలింపుడ్	పెకిన్ 1860	1914-15
కర్ణాటక్	అబిసీనియా	ఈజిప్టు 1915-17
మైసూరు	ఆఫ్ఘనిస్థానం	గాజా
శ్రీరంగపట్నం	1878-80	మెగిద్దో
ఈజిప్టు	పెల్-ఎల్-కబీర్	షారన్
ఆస్ట్రేలియా	ఈజిప్టు 1882	పాలస్తీనా 1917-18
జావా	టోబ్రెక్	టైగ్రిస్ 1916
నాగ్‌పూర్	సాకిమ్ 1885	కుట్-ఎల్-అమారా
మహీదాపూర్	చిత్రల్	1917
ఆవా	మలకంద్	బాగ్దాద్
చీనా, మియాన్మీ	టిరా	మెసపొటామియా
హైదరాబాదు	పంజాబు సరిహద్దు	1915-18
పెగూ	చీనా 1900	పెర్షియా 1918
పెర్షియా	ఆఫ్‌గనిస్థాన్ 1919	పశ్చిమోత్తర ఇండియా
లక్నో	సూయస్‌కాలువ	1914-15.17
మధ్య ఇండియా	ఫ్రాన్సు, ఫ్లాండర్స్	టూర్పు ఆఫ్రికా 1918
టాకూ దుర్గములు		

DUNLOP Fort

"డన్‌లప్" ముందుగా సైనికావసరాలను తీర్చవలసియున్నది. అందువల్ల మీ టైరును, పాదుపుగా వాడితీరవలెను ఎట్లా? నిర్ణయింపబడిన పరిమితికి గాలికొట్టండి. గాలి తక్కువగా కొట్టితే టైరు పైపొర త్వరగా అరిగిపోతుంది. బింపు (కేసింగు) పాడయిపోతుంది. ఎక్కువగా గాలి కొట్టితే టైరు పగలడమనే ప్రమాదానికి అవకాశం ఎక్కువవుంది

DH.TG.248.

వేజీలు 1168 **వస్తుగుణప్రకాశిక** వెల 5-0-0

ఆయుర్వేదభూషణ, పీటూరి హనుమదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికల పేర్లును, తెనుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్ప ఔషధయోగములు నవీనవైద్యకమతము ననుసరించి గుణములు అవిష్కరింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపునెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసిన

రక్త—దోషాంతక

రక్తశుద్ధికి, చర్మవ్యాధులకు, జీర్ణించిన మేహము, గనేరియావ్యాధులకు అమోఘంగా పనిచేస్తుంది.

6 ఔ॥ ప్యాకెట్టు రూ. 1—4—0
16 ఔ॥ ,, ,, 3—0—0

DECCAN AYURVEDASHRAM PHARMACY LTD.

డెక్కన్ ఆయుర్వేదాశ్రమ ఫార్మసీ లిమిటెడ్

సుల్తాన్‌బజారు, హైదరాబాదు (డక్కన్).

బ్రాంచి: ముకరంజాహీరోడు, వరంగల్.



ఆగ్రాపట్టణములో జమునాతీరమున

తాజమహల్

హమామ్ సబ్బు యొక్క సుగంధసౌరభమును గమనించండి. దాని ఉపయోగం మార్చు ఏమాత్రము లేదు.

టాంకో సేల్స్ డిపార్టుమెంటు
మద్రాసు - సికింద్రాబాదు.

జమునా నిర్మల శీతలోదకములో, అత్యధిక నిపుణ్యముతో శిల్పకల్పితమై, సొగసుతో నొప్పారు ఈ పురాతన గోరీ ప్రతిబింబించుటను గాంచుట అత్యంత సంతోషదాయకము.

చల్లని హాయినిచ్చు హమామ్ సబ్బు యొక్క సురుసుతో స్నానమాచరించుట గూడ ముదదాయకము.

హమామ్

మీ స్నానమునకు యోగ్యమైన గొప్ప సబ్బు.

టి కొచ్చా లయిల్ సిల్కు కంపెనీ, లిమిటెడ్., లొనావుర్ - బొంబాయి.

T. S. 4176

Edited, Printed& Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press,
7, Thambu Chetry St, Madras